ANDHRA JYOTI; Vijayawada; Regd. No. H 543 ఉదయం Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	మొత్తం బ్యూరో రూ. పై	కేంద్రపాలిత రూ. పై
ఒక నెలకి	3-25	3-75
మూడు నెలలకు	9-50	11-25
ఆరు నెలలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మ్యానేజింగ్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 81 | విజయవాడ, సెప్టెంబర్ 21, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

122143
File Copy Dept. of Information & Public Relations, Hyd.

నరవ్యాఘ్రావతారం

రంగూన్, సెప్టెంబరు 20— చిన్ కొండలలోని ఒక గ్రామంలో పదహారు సంవత్సరాల వయస్సు గల మాంగ్‌మోన్ అనే బాలుడు మధ్య మధ్య పెద్దపులిగా మారిపోతున్నాడు. అతని శరీరంపై పెద్దపులి చారలు ఏర్పడుతున్నాయి. గోళ్లుకూడా పులిగోళ్లవలె వున్నాయి. మధ్య మధ్య అతడు అడవికి వెళ్లి జంతువులను వేటాడి తింటున్నాడట. తనకు ఒక భారతీయ యోగి యిచ్చిన మందువల్ల అలాఅయినానని అతడుఅంటాడు. ఉన్నతాధికారులువచ్చి, అతనికి మతిభ్రమణం కలిగిందని అన్నారు.

ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులనుంచి దరఖాస్తుల స్వీకారం

అక్టోబర్ 10వ తేదీవరకు గడువు విధిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ నిర్ణయం

నవంబర్ 15 లోగా ఎ. ఐ. సి. సి. కి సిఫారసులు పంపనున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20 — వచ్చే ఎన్నికలలో పోటీ చేయగోరే కాంగ్రెసు అభ్యర్థులనుంచి దరఖాస్తులు స్వీకరించడానికి అక్టోబర్ 10 వ తేదీని ఆఖరు రోజుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ నేడు నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 287 సీట్లు; ఈ రాష్ట్రంనుంచి లోకసభకు 41 సీట్లు వున్నవి.

నేటి ఎలెక్షన్ కమిటీ సమావేశానికి శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ కోట రామస్వామి తన్ను మిగతా సభ్యులంతా హాజరయ్యారు.

దరఖాస్తు రుసుమును, దరఖాస్తు దారులు నిలింపవలసిన డిపాజిట్‌ను కూడా ఎలెక్షన్ కమిటీ నిర్ణయించింది.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గాలు అక్టోబర్ 15,20 తేదీల మధ్య సమావేశమై తమ సిఫారసులను అక్టోబర్ 25వ తేదీలోగా ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి పంపగలవు.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ నవంబర్ ఒకటవ తేదీ నుంచి సమావేశమై నవంబర్ 15 వ తేదీ లోగా తన సిఫారసులను ఎ. ఐ. సి. సి. కి పంపగలదు:

దరఖాస్తు రుసుములను లోకసభ సీటుకు 500 రూపాయలుగాను, అసెంబ్లీ సీటుకు 250 రూపాయలుగాను నిర్ణయించారు.

డిపాజిట్‌ను లోకసభలో ప్రస్తుతం పట్టుబడుగా వున్నవారి నుంచి 2,500 రూపాయలు చొప్పున, కొత్తగా దరఖాస్తుచేసే వారి నుంచి 1,500 రూపాయల చొప్పున వసూలు చేయాలని, అసెంబ్లీ సీటుకు అందరు దరఖాస్తుదారుల నుంచి కూడా వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేయాలని నిర్ణయించారు.

షెడ్యూల్డు జాతుల, షెడ్యూల్డు తెగల అభ్యర్థులనుంచి దరఖాస్తురుసుము, డిపాజిట్ కూడా పై మొత్తాలలో సగం చొప్పున వసూలు చేస్తారు.

దరఖాస్తు రుసుమును తిరిగి చెల్లించేరు. డిపాజిట్టు క్రింద కట్టినసొమ్ము ఆసక్తి ఎన్నికలలో అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేసే ఆఖరు తేదీ అయిపోయిన తర్వాత చెల్లిస్తారు.

(దీనివల్ల కాంగ్రెసు టిక్కెట్లు లభించని వారెవరైనా ఇండిపెండెంట్లుగా నామినేషన్లు దాఖలు చేస్తే వారు పి. సి. సి. కి కట్టిన డిపాజిట్టును కోల్పోయే అవకాశం వున్నది)

ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సిద్ధారెడ్డి పత్రికలవారికి మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను 25 పైసలు చెల్లించి ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం కోసం, అన్ని జిల్లా కాంగ్రెసు కార్యాలయాలలోను పొందవచ్చునన్నారు.

లోకసభకు, అసెంబ్లీకి కలిపి మన రాష్ట్రంలో మొత్తం 1,600 దరఖాస్తులు వచ్చేటట్టు రాగలవని తాను భావిస్తున్నట్టు కడప తెలిపారు.

సెప్టెంబర్ 14వ తేదీన జనసంఘ్ ప్రదర్శకులపై పోలీసులు లాఠీ చార్జీ జరపడాన్ని గురించి న్యాయ విచారణ జరిపాలన్న సూచన ప్రభుత్వం తిరస్కరించడంతో విరక్తి చెంది సెప్టెంబర్ 16 వ తేదీన రాజస్థాన్ అసెంబ్లీనుంచి మొత్తం ప్రతిపక్షం వాకౌట్ చేసినట్టు టైపూరు వార్త.

లోకతంత్రం

"నాన్నా! ఏదేవర్గం? సమాజ్యా? అయాజ్యా?"

ఆసియా, ఆఫ్రికాలలో ప్రాంతీయ సహకారం

కొత్త మార్గాలకోసం అమెరికా అన్వేషించ గలదని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 20— ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడానికి కొత్త మార్గాలకోసం అమెరికా అన్వేషించగలదని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఉద్ఘాటించారు.

350.2 కోట్ల డాలర్ల విదేశ సహాయం బిల్లుపై సంతకంచేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఈ సహాయంలో కొంత భాగాన్ని మళ్ళించవలసి వస్తే, ఆరోగ్య, విద్యారంగాలలో ప్రత్యేక కృషిద్వారా దారిద్ర్య నిర్మూలనకు వినియోగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ బిల్లును అనుసరించి విదేశాలకు 232.7 కోట్ల డాలర్ల మేరకు ఆర్థిక సహాయాన్ని, 87.5 కోట్ల డాలర్ల మేరకు ఆయుధ సహాయాన్ని అందజేస్తారు.

ఒక్క వీడారిలో ఒకుగుదేశాల అభివృద్ధి పోర్యవరదన్న విషయం అందరకూ తెలుసునని ప్రెసిడెంట్ జాన్సన్ ఉద్ఘాటించారు.

కొన్ని సంవత్సరాలు ఓర్మితో కష్టించాలని ఆయన అన్నారు.

విదేశసహాయంపై అమెరికన్ కాంగ్రెసు కొన్ని నిర్బంధాలను విధించినందుకు తాను ఆందోళన చెందుతున్నానని జాన్సన్ అన్నారు.

ప్రభుత్వం అయిన సహాయాన్ని 48 దేశాలకు చేయాలని ప్రతిపాదించగా, దాన్ని 40 దేశాలకు మాత్రమే కాంగ్రెసు పరిమితం చేయడంపై జాన్సన్ పైవిధంగా వ్యాఖ్యానించారని వైట్‌హౌస్ ప్రకటించి చెప్పారు.

బీహారులో ఉపరేగింపుల నిషేధం

పాట్నా, సెప్టెంబరు 20— బీహారు రాష్ట్రంలో ఎక్కడైనా అనుమతిలేకుండా ఊరేగింపులుగాని, ప్రదర్శనలుగాని జరపరాదని బీహార్ ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీ చేసింది.

తుంగభద్రానదీ సమీపాన నవంబర్ 19 వ తేదీన ప్యాసింజరు బస్సుతో లారీ ఢీ కొనగా లారీ డ్రైవరు మరణించినట్టు కొట్టాయం వార్త.

ఇండోర్‌లో ప్రశాంత పరిస్థితి: కర్ఫ్యూ ఎత్తివేత

కాలేజీలు, పాఠశాలలు తెరవకపోయినా మామూలుగా సాగిపోతున్న పౌరజీవితం

గ్వాలియర్ కాల్పులను ఖండిస్తూ బార్ అసోసియేషన్ తీర్మానం

ఇండోర్, సెప్టెంబర్ 20— 18 గంటలపాటు కర్ఫ్యూ విధించిన ఫలితంగా ఇండోర్ పట్టణంలో నేడు ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. నేటి ఉదయం గంటలకు కర్ఫ్యూ ఎత్తివేశారు.

మహా కంటోన్మెంట్‌లో ఒక రోజు గడవక ముందే అనంతరం రక్షణ మంత్రి చవాన్ నేటి ఉదయం ఎనిమిది గంటలకు విమానంలో ఢిల్లీ వెళ్ళారు. ఇండోర్, ఉజ్జయినీలలో విధించిన కర్ఫ్యూ ఈ రెండు పట్టణాలలోని తన కార్యక్రమాలన్నిటినీ ఆయన రద్దు చేసుకున్నారు.

విన్న జిల్లా అధికారులు జారీచేసిన ఉత్తరువుల ప్రకారం ఇండోర్‌లోని పాఠశాలలు, కాలేజీలు నేడు కూడా మూసివేసి వున్నాయి. అయితే సెకండ్ షిఫ్ట్ మిల్లులు, ఫ్యాక్టరీలు, షాపులు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ మామూలుగా సాగుతున్నాయి.

ద్వితీయ కేంద్ర సెకండ్ షిఫ్ట్ పేరన నిర్వహించ వలసిన ప్రకారం నేటి ఉదయం ఇక్కడ సమావేశమవుతున్నది.

నేటి మధ్యాహ్నంతరము నగరంలో ఎటువంటి సంఘటనలు జరగలేదని తెలుస్తున్నది. ఎట్టి సంఘటనలైనా విచారించడానికి జిల్లా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

ఇక్కడకు చేరిన అధికార సమాచారాన్ని బట్టి 35 మైళ్ళ దూరంలోనున్న ఉజ్జయినీ పట్టణంలో కూడా నేడు ప్రశాంతపరిస్థితి ఏర్పడినట్టు తెలియవచ్చింది. గత శనివారం విద్యార్థులు, పోలీసులమధ్య సంఘర్షణలు జరిగిన అనంతరం విధించబడిన కర్ఫ్యూ నేటి ఉదయం ఎత్తివేశారు.

గ్వాలియర్ కాల్పులు బార్ అసోసియేషన్ ఖండన

గత వారం గ్వాలియర్ పట్టణంలో జరిగిన పోలీసు కాల్పులను గ్వాలియర్ హైకోర్టు బార్ అసోసియేషన్ ఖండించింది. గురువారం (15వ తేదీ) నాడు ఉద్రేకంతో ఈ దిన గుంపు హైకోర్టు భవనాలకు నష్టం చేకూర్చడానికి పంకల్పించడంవల్ల కాల్పులు తప్పనిసరి అయినట్టు వచ్చిన అధికార ప్రకటనను తీవ్రంగా విమర్శించారు.

ఏకగ్రీవంగా ఆమోదింపబడిన ఒక తీర్మానంలో ఈ కాల్పులపై హైకోర్టు జడ్జీ నియమించి విచారణ జరిపించాలని ఈ బార్ అసోసియేషన్ అభ్యర్థించింది.

నిన్న పార్లమెంటు సభ్యులు సత్యరాజు మహారాజీ విజయరాజే సింధియా పట్టణం నడుమూలలా సందర్శించి గతవారం కాల్పులలో గాయపడినవారిని, పట్టణ ప్రముఖులను పరామర్శించారు.

శాంతి భంగం వాటిల్లగలదనే ఆరోపణపై గత రెండు రోజులలో 36 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో క్రమంగా మితవాద, అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ రామచంద్రపరస్కే, శ్రీ గజేంద్రవింగ్ కదోరియా, సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ లల్లూసింగ్ వున్నారు.

అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు వ్యాస ముద్రాసులో అంతర్జాతీయ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనం 1967 జనవరి 12 నుంచి ఫిబ్రవరి 17 వ తేదీ వరకు జరుగుతుంది.

"గొంతుకదిగని పానకం"

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను నిస్సారమైనదాన్నిగా ఏర్పాటు చేశారని పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ సభ్యులు తీవ్రంగా విమర్శించారు — వార్త

బెంగాల్ బంద్‌కు కలకత్తాలో వ్యతిరేకత

శ్రీ జ్యోతిబాసు ఇంటిముందు ప్రదర్శనలు

కలకత్తా, సెప్టెంబరు 20— 22, 23 వ తేదీలలో జరపనున్న పట్టణ బెంగాల్ బంద్‌ను విరమించవలసిందిగా కోరుతూ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఇంటి ముందు నిన్న దాదాపు రెండు వేలమంది ప్రదర్శనలు జరిపారు.

ఆ తర్వాత ప్రదర్శకులు శ్రీ జ్యోతిబాసుకు మెమోరాండం సమర్పించారు.

బంకూరా కాల్పులలో ముగ్గురికి గాయాలు

పోలీసులపై హర్తాళ్ ప్రదర్శకుల దాడి

కలకత్తా, సెప్టెంబర్ 20— నేటి ఉదయం బంకూరా పట్టణంలో దౌర్జన్య చర్యలకు పదికట్టిన గుంపుపై పోలీసులు జరిపిన కాల్పుల ఫలితంగా ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని ఇక్కడికి చేరిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇక్కడి 140 మైళ్ళ దూరంలో ఉన్న బంకూరాకు నేటి మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ అగమనాన్ని పురస్కరించుకొని వామపక్షాల ఐక్యసంఘటన ఆధ్వర్యంలో హర్తాళ్ జరిగింది.

ఇక్కడికి చేరిన సమాచారం ప్రకారం సుమారు 500 మంది ప్రదర్శకులు సాయుధ పోలీసులు ఉన్న హిందూ హైస్కూల్ మీద దాడి చేశారని తెలుస్తున్నది.

ప్రదర్శకులు హైస్కూల్ ఆవరణకి వచ్చి కలిగించి, పోలీసులమీద రాళ్ళతోను, లాఠీలతోను దాడి చేసినట్టు తెలుస్తున్నది.

ఆత్మరక్షణకోసం పోలీసులు అనేకసార్లు కాల్పులు జరపవలసివచ్చిందని ఈ సమాచారం వల్ల తెలుస్తున్నది.

జిల్లాలో దుకాణాలన్నీ కట్టివేశారు. బస్సులు, రిక్షాలు కదా తిరగడం లేదు.

విజయవాడలో కొత్త సిటీబస్సులపై హైకోర్టు స్టే

విజయవాడ, సెప్టెంబరు 20— విజయవాడలో రేపటినుంచి 20 కొత్త సిటీబస్సులు నడవవలసి వున్నది. అయితే, ఇప్పటి సిటీ బస్సు అవరేటర్లలో కొందరు హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం ఫలితంగా వారు తాత్కాలిక స్టే ఉత్తరువును జారీచేశారు. అందువల్ల కొత్త సిటీబస్సులు రేపు సర్వీసుకి రావు.

దయోధ్యవర్గానికి మద్దతు

శ్రీ దయానందరాజు నిర్ణయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 20— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీలో 11వ స్థానానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సూచించిన రాజీ అభ్యర్థినే అంగీకరించవలెనని, అలా జరగని పక్షంలో రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యతను సాధించడానికి తాను సమైక్యవర్గాన్నే బలపరచగలనని పి.సి.సి. అధ్యక్షులు శ్రీ దయానందరాజు (కూడు, గోదావరిజిల్లా) నేడు విశాఖపట్నం నుంచిచేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటిష్ ఇంపీరియల్ టిఫెన్సు కాలేజీకి చెందిన 14 మంది ఉద్యోగుల బృందం మేజర్ జనరల్ బాఫ్నా నాయకత్వాన 15 వ తేదీన చిట్టగాంగ్‌నుంచి మద్రాసు వచ్చారు.

దుర్భిక్ష ప్రాంతాలకు తక్షణ సహాయచర్యలు

ముఖ్యమంత్రితో చర్చల తర్వాత శ్రీ నాగిరెడ్డి నిరాహారదీక్ష విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20—అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో చర్చలు జరిపిన పిమ్మట నేటి మధ్యాహ్నం 1-15 గంటలకు తన నిరాహార దీక్షను విరమించారు.

శ్రీ నాగిరెడ్డి సెప్టెంబరు 15 వ తేదీన నిరశనవ్రతం ప్రారంభించారు.

కడప, చిత్తూరు, రాయలసీమ జిల్లాలలో, ముఖ్యంగా కరువుప్రాంతంలో ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలను తీసుకొనాలని ఆయన కోరారు.

శ్రీ నాగిరెడ్డి నేడు ముఖ్యమంత్రితో రెండున్నరగంటలపాటు చర్చలు జరిపారు. తక్షణ సహాయ చర్యలపై ఉభయులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

ఈ చర్యల సమన్వయం వ్యవసాయ సంస్థల ద్వారానే ఉత్తమంగా నెరవేరుతుంది. వ్యక్తిగతమైన హామీపై తీసిన బృందాలకు పొందే అవకాశం కలుగుతుంది.

ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి, ఆహార మంత్రి శ్రీ రామచంద్రారెడ్డికూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

కరవు కాటకాల పరిస్థితిగురించి తెలుపుతూ కిందటి నెలలో రెవిన్యూబోర్డు సభ్యుడు పరిశీలన జరిపి వచ్చిన తర్వాత సహాయ కార్యక్రమాలకు రెండు లక్షలను మంజూరు చేశామని, మరి మూడు లక్షలు నిన్న మంజూరయ్యాయని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

దాదాపు అయిదువేల మందికి పనిపాట్లు కల్పించడానికి అంగీకరించినట్టు ఆయన చెప్పారు. పేద ప్రజలకు జీవనవృత్తి ఖరీదుకు ఇచ్చే సౌకర్యం కలుగుతుందని ఆయన అన్నారు.

అనంతపురం జిల్లాలో రవ్వ రూపంలో రెండువందల టన్నుల గోధుమను ఉచితంగా సప్లయి చేస్తారు. అంతేగాక అధిక ధాన్యాన్ని అదనపు సరఫరా చేస్తారు. ఇతర జిల్లాలకు ఉచితంగా పాలపొడి పంపిణీ చేస్తారు.

ఈ చర్యల ఫలితంగా దాదాపు 30 వేల మంది ప్రజలకు ప్రతిరోజు నాలుగు మోతలు గాని ఎనిమిది పొట్లాల వరకు గోధుమ సప్లయి అవుతుంది.

పొట్టలు బియ్యం పంపిణీ కేంద్రాలు కూడా పెంచేందుకు సంకల్పించారు.

సెప్టెంబర్ 22 వ తేదీన హిందూపురం అధికారులతో, అనంతపురంలో ముఖ్యమంత్రి జరపనున్న సమావేశంలో ఈ ప్రతిపాదనలు సిద్ధమౌతాయి. ఈ సమావేశంలో శ్రీ నాగిరెడ్డి కూడా పాల్గొంటారు.

ఇతర పారదర్శక కార్యక్రమాలను కూడా వేగవంతం చేయడానికి నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

అనంతపురానికి ప్రస్తుతం 3,500 టన్నుల బియ్యం, 1500 టన్నుల గోధుమ, 300 టన్నుల పొట్టలు ప్రతివారం సప్లయి అవుతున్నాయి. ఇవికాక ఇక ప్రతి నెల అదనంగా 200 టన్నుల గోధుమసప్లయి అవుతుంది. నల్లగొండ, చిత్తూరు జిల్లాలకూడా అదనపు గోధుమ కోటాను పొందుతాయి.

నల్లగొండకు నిన్నటి నుంచి బియ్యం కేటాయింపును పెంచినట్టుకూడా ముఖ్యమంత్రి చెప్పారు. నల్లగొండ సహాయ కార్యక్రమాలకు మరినాలుగు లక్షలు కూడా మంజూరయ్యాయి.

చిత్తూరు పరిస్థితి గురించి మాట్లాడుతూ, ఆ జిల్లాకు 3,500 టన్నుల బియ్యం, 1000 టన్నుల గోధుమ, 2,600 టన్నుల పొట్టలు నెలసరి కోటాగా సప్లయి అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు.

కడప జిల్లాకు 2000 టన్నుల బియ్యాన్ని, 1750 టన్నుల పొట్టలను, 400 టన్నుల గోధుమను కేటాయించినట్టు ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు 750 టన్నుల బియ్యాన్ని, 100 టన్నుల గోధుమను కేటాయించినట్టు ఆయన తెలిపారు. ఈజిల్లాలో కొన్ని ప్రాంతాలు దుర్భిక్షానికి లోనైనాయి.

ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, లక్ష్యంలో ఇప్పుడు వున్న బియ్యం నిల్వలు ప్రస్తుతానికి సరిగానే సరిపోగలవని, అయినప్పటికీ 5,000 టన్నుల బియ్యాన్ని కేరళకు, 1000 టన్నుల బియ్యాన్ని మైసూరుకు పంపడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఇంతకుపూర్వం తమ వాగ్దానం ప్రకారం రెండున్నర లక్షల టన్నుల బియ్యాన్ని కేరళకు సప్లయి చేసినట్టు ఆయన తెలిపారు.

శ్రీ నాగిరెడ్డి నిరాహారదీక్ష కారణంగా కొన్ని అంశాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. తక్షణ చర్యలను తీసికొనడానికి అధికారులు చేసినందని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని పరిస్థితి తగినంతగా పరిశీలనకు కొన్ని జిల్లాలలో వర్షాభావంవల్ల కొన్ని ప్రాంతాలు ప్రభావితమైనవి. అందుచేత పరిస్థితి తీవ్రమైనదిగా ఇదమిత్థంగా

(మిగతా 4 వ పేజీలో)

విజయవాడలో బియ్యం సప్లయి పరిస్థితి తిరిగి ఆందోళనకరంగా తయారైంది. కొత్తపేటలో ఒక చౌక ధరల దుకాణం ముందు బియ్యం కోసం ఎగబడుతున్న జనసమూహం

1964 సెప్టెంబర్ 21 బుధవారం

భాద్రపద శుద్ధ సప్తమి

సప్తమి ఉ॥ 7.50 జ్యేష్ఠ వ॥ 11.02

నక్షత్రం: పూర్వ 7.23 నుంచి 9.03 వరకు

1964 సెప్టెంబర్ 22 గురువారం

భాద్రపద శుద్ధ అష్టమి

అష్టమి: ఉ॥ 8.10 మూల: ఉ॥ 12.08

వర్జ్యం: సా॥ 10.26 నుంచి 12.06 వరకు

దు॥ సా॥ 10.22 ,, 12.05 ,,

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రిజర్వు బ్యాంకి హెచ్చరిక

గడచిన సంవత్సరంలో ఆర్థిక పరిస్థితిని సమీక్షిస్తూ రిజర్వుబ్యాంకి కొన్ని ముఖ్య విషయాలపై హెచ్చరిక చేసింది. ఇవి దేశంలో అందరు అనుకుంటున్న విషయాలే అయినప్పటికి, రిజర్వు బ్యాంకి నుంచి అని వెల్లడి కావడం, కేవలం వార్షిక నివేదికగానే కాకుండా తృతీయ ప్రణాళిక సమీక్షగా, చతుర్థ ప్రణాళికపై హెచ్చరికగా కూడా వాటిని ఉద్దేశించడంతో అవి గమనార్హమవుతున్నవి.

తృతీయ ప్రణాళికలో మన వైఫల్యాలకు కారణాలను పేర్కొంటూ, రక్షణ వ్యయం పెరగడాన్ని, 65-66లో అనావృష్టిని రిజర్వు బ్యాంకి ఉదహరించింది. దీనికి తోడు పబ్లిక్, ప్రయివేట్ రంగాలు రెండూ భారీస్థాయిలో పెట్టుబడులుపెట్టి, ధనం కోసం బ్యాంకింగ్ వ్యవస్థను ఆశ్రయించాయి. దీనితో ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల తప్పలేదు.

ఇదే అనుభవం చతుర్థ ప్రణాళికలో జరగకుండా చర్యలు తీసుకోవాలని రిజర్వు బ్యాంకి హెచ్చరిస్తున్నది. ధరలను అదుపు చేయకుండా సాధించే అభివృద్ధి నిరుపయోగమని అది స్పష్టంగా పేర్కొంటున్నది. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం మన తక్షణ కర్తవ్యమని, విదేశీసహాయం అనిశ్చితం కనుక, దానితో అవసరం లేని స్వయంసమృద్ధిని సాధించడం వీలైనంతత్వరలో జరగాలని సూచిస్తున్నది. అంగీకరిస్తున్నదే గాని, సాధించడం ఎలాగన్నదే ప్రస్తుత సమస్య.

23,750 కోట్లరూపాయిల పెట్టుబడితో చతుర్థ ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ పెట్టుబడి అంతా మనకు ఖచ్చితంగా లభిస్తాయని నమ్మకముగల వనరులపై ఆధారపడి నిర్ణయించుకున్నది కాదు. ఇందులో విదేశీ సహాయం, పబ్లిక్ రంగం పరిశ్రమలపై ఆదాయం, ప్రభుత్వ వ్యయాలలో పొదుపు, ఎగుమతుల పెరుగుదల, అన్నిటినుంచి అదనపు వన్నులనుంచి రాబడి మొదలైనవి ఎన్నో వున్నాయి. ఇవన్నీ అనుకున్నవిధంగా లభించడమన్నది అనిశ్చితంగానే వున్నప్పుడు ఏ ఆశాభావంతో ఇంతపెద్ద ప్రణాళికను తయారు చేశారో అర్థంకాదు.

అందుకే, ఖచ్చితంగా లభించగలవని నమ్మకం వున్న వనరులనే నమ్ముకుని ప్రణాళిక లక్ష్యాలను నిర్ణయించుకోవడం మంచిదని రిజర్వు బ్యాంకి హెచ్చరిస్తున్నది. అందులో, ద్రవ్యోల్బణంతో నిమిత్తం లేకుండా వనరులను సమకూర్చుకోదలచినప్పుడు ఇది మరీ-తగా అవసరమవుతుంది. అంతేగాదు; ఫలితాలు రావడానికి దీర్ఘకాలం పట్టే పథకాలను చేపట్టడం తగదని, త్వరలో ముగిసి ఫలితాలిచ్చే వాటినే ఎంచుకోవాలని సూచిస్తున్నది.

ఎన్నో అనిశ్చిత పరిస్థితులు మనలను వెన్నాడుతున్నప్పుడు, తృతీయ ప్రణాళికలో వలెనే చతుర్థ ప్రణాళికలో కూడా కీలకమైన అంశాలను కాపాడుకోవడానికి కొన్నికోతలు, మినహాయింపులు జరపవలసిరావచ్చు. ఇదే జరిగితే అప్పటివలెనే ఇప్పుడు కూడా ప్రజా సంక్షేమానికి, సాంఘికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ గొడ్డలిపెట్టు పడవచ్చు. అది దీర్ఘకాలిక దృష్టితో చూస్తే దేశానికి ఎంత అనర్థమో వేరే చెప్పనక్కరలేదు. అట్టి పరిస్థితి ఏర్పడకుండా ముందే జాగ్రత్త వహించడం, ప్రణాళికను అందుబాటులోని వనరులకు పరిమితం చేయడం వాంఛనీయం కాదా?

"హాట్‌లైన్" ఏర్పాటు

వాషింగ్టన్, మాస్కోల మధ్య ఏర్పాటైనట్టుగా ఢిల్లీ, రావల్పిండి మధ్య - ప్రత్యేకించి ఇండియా, పాకిస్తాన్ పదాతి సేనాధిపతుల మధ్య - "హాట్‌లైన్" ఏర్పాటు కానున్నది. దీనితో వారిమధ్య సరాసరి టెలిఫోన్ సంబంధాలు ఏర్పాటవుతాయి.

ఇది మంచి ఏర్పాటే. అమెరికా, రష్యాల మధ్య అనుక్షణం అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం వున్నట్టుగా, ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఏ క్షణంలో నైనా యుద్ధం ప్రజ్వరిల్లగల అవకాశం ఇటీవల కానవచ్చింది. సరిహద్దులలో పాకిస్తాన్ సైన్య సమీకరణ ఇట్టి అనుమానానికి తావిచ్చింది. కాగా, మనమే యుద్ధ సన్నాహాలు చేస్తున్నట్టు పాకిస్తాన్ ఎదురు ఆరోపించింది.

దీనివల్ల ఏర్పడిన ఉద్రిక్తతను తగ్గించడానికి ఇటీవల న్యూఢిల్లీలో ఉభయ దేశాల సైన్యాధిపతులుసమావేశమై ఒక ఒడంబడికకు వచ్చారు. సైన్యాలను సరిహద్దులకు దూరంగా వాటి శాంతిశాలపు స్థావరాలలోనే వాటిని వుంచాలని, ఒకవేళ విన్యాసాలకోసం సరిహద్దుల వద్దకు వాటిని చేర్చవలసినప్పటి ఆ విషయాన్ని ఒకరికొకరు ముందుగా తెలియజేసుకోవాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఈ ఒప్పందంలోభాగంగానే "హాట్ లైన్" ఏర్పాటు కూడా జరిగింది. ప్రమాదవశాత్తు సరిహద్దులలో సైన్యాలు పరస్పరం తలపడకుండా నివారించడానికి, ఒకరి అనుమానాలను మరొకరు నివృత్తి చేయడానికి ఈ చర్య తోడ్పడుతుంది.

తాష్కెంట్ ప్రకటన తర్వాత సమావేశమైన జనరల్ చౌధురి, జనరల్ మూసాల ఒకంబడికప్రకారం ఇదివరకే ఈ ఏర్పాటు జరగవలసింది. కాని, ఇంతకాలం పాకిస్తాన్ సుముఖంగా లేనందువల్ల అది జరగలేదు. బహుశా ఇటీవల పదవీచ్యుతుడైన భుట్టో ఇందుకు అప్పటిలో అడ్డు చెప్పినా చెప్పి వుండవచ్చు.

సైన్యానికి సంబంధించినంతవరకు సరిహద్దులలో ఉద్రిక్తత ఈ ఏర్పాట్లవల్ల తొలగిపోవడం మంచిదే. కాని, రాజకీయమైన ఉద్రిక్తత ఇంకా అలాగే వుండిపోయింది. వివాదాలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవడానికి తాష్కెంట్ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ అంగీకరించినప్పటికి, బాహాటంగా నిర్యుద్ధసంధిని కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ ఇంకా విముఖంగానే వున్నది. మొన్న సేనాసులమధ్య కుదిరిన ఒప్పందం వంటిది ఉభయ దేశప్రభుత్వాలమధ్య కూడా కుదరనంతవరకు పరస్పర సంబంధాలు అనిశ్చితంగానే మిగిలిపోక తప్పదు.

జైళ్ళు పక్కి

"ఎందుకైతే వుంచినావో, బందిఖానాలో ....." అని రామదాసు గారివలె వాపోయేటట్టు చేయకపోతే ఇక జైలు దేనికి? నేరస్తులకు శిక్షలు దేనికి?

ఆస్ట్రేలియాలో ఒక గజదొంగ జైలు వదలి పోవంటున్నాడట. వాడికి బయటకంటె జయిలే బాగున్నదట. అసలు జైలులో వసతి కోసమే దొంగతనం చేశానని, వదిలేస్తే మళ్ళీ నేరంచేసి మళ్ళీ జైలుకు రాగలనని బెదిరిస్తున్నాడట. వాడిని వదిలించుకోవడం అధికారులకు పెద్ద సమస్య అయిపోయింది.

వాడికి బయటి ప్రపంచమే జైలుగాను, జైలే బయటి ప్రపంచమంత స్వేచ్ఛగాను కనిపిస్తున్నదేమో! వాడుంటున్న జైలులో కడుపునిండా తిండి, చేతినిండా పని, గాలి, వెలుతురు, విశ్రాంతి, ఒక పద్ధతి, క్రమం—ఇన్ని వుంటే అలా కనిపించడం సరి?

టాల్‌స్టాయ్ కథలో ఒక చిన్న రాజ్యంలో ఒక నేరస్తుడికి యావజ్జీవితం శిక్ష వేస్తారు. తీరా వాడిని యావజ్జీవితం పోషించడానికయ్యే ఖర్చు అంచనా వేస్తే, ఆ రాజ్యానికి వచ్చే ఆదాయం చాలదు. ఇదంతా దేనికని వాడిని వదిలిపెడతారు. వాడు జైలునుంచి పోకుండా శిక్షే అనుభవిస్తానంటాడు. చివరికి ఎరురు డబ్బిచ్చి వాడిని వదిలించుకుంటారు. ఆస్ట్రేలియన్ అధికారులు కూడా ఇలాగే చేయవలసి వస్తుందేమో!

అందుకే, జైళ్ళను మరీ ఆదర్శప్రాయంగా వుంచినా చిక్కే. మరి బయటకంటె జైలే హాయిగావుంటే నేరాలు బలిసి పోయినా పోవచ్చు. నరకాన్ని మనవారు దేనికంత భయంకరంగా వర్ణించారు? అదంటే భయం పుట్టించి పాపాలు తగ్గించడానికేగా? అంతగా కాకపోయినా కనుమాత్రంగానైనా ఇబ్బందులు ఏర్పాటుచేయకపోతే చెరసాలనే చిరశాలగా కోరుకోరా నేరస్తులు?

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో మంచిలోపం

శ్రీ ఇంద్రజిత్

జాతీయ ప్రాధాన్యగల ఒక ముఖ్య విషయంపై కాంగ్రెసు హైకమాండు కప్పదాటుచేసింది. కాశ్మీర్‌లో పాకిస్తాన్ జరిపిన దురాక్రమణ విషయం, ఉత్తర సరిహద్దులో చైనా దురాక్రమణ ప్రసక్తి 1967 కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో లేదు. శ్రీ నెహ్రూ స్వయంగా రూపొందించిన 1962 ఎన్నికల ప్రణాళికలో ఈ విషయం నష్టంగా పేర్కొనబడింది. ఇదాఖరి, అప్పటికి ఇంకా పాకిస్తాన్ చైనా దురాక్రమణ జరపలేదు అని తరువాత కొన్ని నెలలకు గాని దురాక్రమణ జరగలేదు. కాగా, మనమే యుద్ధ సన్నాహాలు చేస్తున్నట్టు పాకిస్తాన్ ఎదురు ఆరోపించింది.

దీనివల్ల ఏర్పడిన ఉద్రిక్తతను తగ్గించడానికి ఇటీవల న్యూఢిల్లీలో ఉభయ దేశాల సైన్యాధిపతులుసమావేశమై ఒక ఒడంబడికకు వచ్చారు. సైన్యాలను సరిహద్దులకు దూరంగా వాటి శాంతిశాలపు స్థావరాలలోనే వాటిని వుంచాలని, ఒకవేళ విన్యాసాలకోసం సరిహద్దుల వద్దకు వాటిని చేర్చవలసినప్పటి ఆ విషయాన్ని ఒకరికొకరు ముందుగా తెలియజేసుకోవాలని ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఈ ఒప్పందంలోభాగంగానే "హాట్ లైన్" ఏర్పాటు కూడా జరిగింది. ప్రమాదవశాత్తు సరిహద్దులలో సైన్యాలు పరస్పరం తలపడకుండా నివారించడానికి, ఒకరి అనుమానాలను మరొకరు నివృత్తి చేయడానికి ఈ చర్య తోడ్పడుతుంది.

తాష్కెంట్ ప్రకటన తర్వాత సమావేశమైన జనరల్ చౌధురి, జనరల్ మూసాల ఒకంబడికప్రకారం ఇదివరకే ఈ ఏర్పాటు జరగవలసింది. కాని, ఇంతకాలం పాకిస్తాన్ సుముఖంగా లేనందువల్ల అది జరగలేదు, బహుశా ఇటీవల పదవీచ్యుతుడైన భుట్టో ఇందుకు అప్పటిలో అడ్డు చెప్పినా చెప్పి వుండవచ్చు.

సైన్యానికి సంబంధించినంతవరకు సరిహద్దులలో ఉద్రిక్తత ఈ ఏర్పాట్లవల్ల తొలగిపోవడం మంచిదే. కాని, రాజకీయమైన ఉద్రిక్తత ఇంకా అలాగే వుండిపోయింది. వివాదాలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవడానికి తాష్కెంట్ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్ అంగీకరించినప్పటికి, బాహాటంగా నిర్యుద్ధసంధిని కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ ఇంకా విముఖంగానే వున్నది. మొన్న సేనాసులమధ్య కుదిరిన ఒప్పందం వంటిది ఉభయ దేశప్రభుత్వాలమధ్య కూడా కుదరనంతవరకు పరస్పర సంబంధాలు అనిశ్చితంగానే మిగిలిపోక తప్పదు.

దీనంతటికి తీర్మానంతో ఏ పార్టీ ఎన్నికల ప్రణాళిక చాలదనుకోండి. అయినా, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు ప్రాధాన్యంలేదని చెప్పలేము. గతంలో ఏమి చెప్పివున్నా, అది ప్రజలనుంచి కొత్త అభిప్రాయాలు తీసుకొనేవరకూ, దాన్ని వివిధ దేశాల గజదొంగలు శ్రద్ధగా పరిశీలిస్తారు. దేశ ప్రాదేశిక సమగ్రత నిర్మాణంలో ప్రణాళికలోని జవాన్లకు ఈ ప్రణాళికలో లోపాన్ని అర్థించవలసిన పనుకొంది. అయితే, వారెందుకు ఆ త్యాగాలు చేశారనే విషయం ప్రణాళికలో స్పష్టంగా వుండగలదా?

అయితే, మరి ఈ ప్రణాళికలోని పరిణామాలనవాసవద్దనితో పువ్వరం ఎవరైనా చెప్పవచ్చు. 1962 నాటి పరిస్థితులు వేరు. అప్పుడు దేశంలో తీవ్రమైన జాతీయ భావాలున్నాయి. ఆ రోజులలో ఎవరైనా నాయకుడు దురాక్రమణదారులను బందించి, వారిని గెంటివేస్తానంటే ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేసేవారు. అత్యంత దేశం రెండు యుద్ధాలలో చిక్కుకున్నది. అప్పటి జాతీయోద్రేకం కూడా ఇప్పుడు తగ్గింది. దురాక్రమణ సమస్యను అలావుంచి, ధరల స్థిరీకరణ సమస్యను గురించి ఆలోచించాలన్న భావం దేశంలో పాడుకొన్నది.

ఇప్పటి పరిస్థితులలో ఎట్టి అభ్యర్థనం చేసినా ప్రయోజనం లేదన్న దృష్ట్యాకికి కాంగ్రెసు హైకమాండ్ వచ్చివుండవచ్చు. చైనాతో చర్చల ద్వారానే శాంతి సాధ్యమన్న అభవాద కమ్యూనిస్టుల వాదంలో విలువుంటుందని కాంగ్రెసు హైకమాండ్ భావించివుండవచ్చు. అదే అయితే, ఆ విషయాన్ని కాంగ్రెసు హైకమాండ్ దేశానికి స్పష్టంగా చెప్పాలి.

ఒకప్రక్క అభివృద్ధి కార్యక్రమాలను అనలు అరువుతూ మరొకవంక దురాక్రమణ దారులను తరిమివేసే స్థోమత ఇండియాకు ఇప్పుడు వుండివుండకపోవచ్చు. అయితే, తనయత్నం వచ్చినప్పుడు ఈ ప్రాంతాలను దురాక్రమణ నుంచి విముక్తి చేద్దామన్న దృష్టితో ఇండియా ప్రయత్నం వుండరాదు ఆ రాజ్యాలు ఈ వివాదాన్ని గౌరవపూర్వకంగా, సామరస్యయుతంగా పరిష్కరించుకోవడానికి సిద్ధం కానంతవరకు మనం అప్రమత్తంగా వుండక తప్పదు. పీకింగ్, రావల్పిండి మనతో స్నేహయుతంగా వుంటూవున్న అభిప్రాయంతో, అలాంటి వాతావరణాన్ని సృష్టించడానికి వాటి పీఠాలు చేస్తున్న ప్రయత్నాలను విశ్వసించి, మనం నిర్లక్ష్యంగా వుండరాదు.

యాహ్యాఖాన్ చర్చలు

జనరల్ కుమారమంగళం అభ్యర్థనపై పాకిస్తాన్ వ్యవసేనాని (కామన్డ్) జనరల్ యాహ్యాఖాన్ మొన్న ఇండియా వచ్చారు. అనేక మంది సీనియర్ అధికారులు కలగ. ఆయన సేవ పర్యవసేనానిగా జనరల్ అయూబ్ ఎక్కువకాలం మంత్రివర్గంలో పనిచేసి ఇప్పుడు రిటైరై వున్నారు. ఆయన అభిప్రాయాలకు ప్రాధాన్యం వున్నది. ఆయన చెప్పిన గడువుకన్నా ఎక్కువ రోజులు ఢిల్లీలో వున్నారు. ఆయన పాకిస్తాన్ తిరిగివెళ్ళిన తరువాత యాహ్యాఖాన్ తాను పాకిస్తాన్ సేనాధిపతి మాత్రమే కాదని, ఆ హోదాలో అయన చెప్పిన గడువుకన్నా ఎక్కువ రోజులు ఢిల్లీలో వున్నారని తెలిపారు. తూర్పు పాకిస్తాన్‌లోని చెప్పిన పైనికి కేంద్రం తో సంప్రదించే కొలువునా రు. గత పర్యవత్సరం యాహ్యాఖాన్‌కోసం యూబ్‌ఖాన్ పర్యవసేనాని పదవికి పోటీ పడ్డారని, ఆ హోదాలో యాహ్యాఖాన్‌ను ఢాకా నుంచి రావల్పిండి పిలిపించారని.

ఢిల్లీలోకన్నా ఢాకాలో గంభీరంగా తన పిండే యాహ్యాఖాన్ జాగ్రత్తగా పరిశీలించదగినవ్యక్తి. అయన భారతీయ వైనికాధికారులందరితోను కలిసి పనిచేసినట్టివాడు మొన్న ఢిల్లీ పర్యటనలో జనరల్ కుమారమంగళం అడిగిన ప్రశ్నకు అయన సూటిగానే సమాధానాలు చెప్పాడు. కాని, ఈ పిస్కాపట్యం ఎ తరకాలం వుంటుందో చూడాలి.

యాహ్యాఖాన్ వయస్సు 49 సంవత్సరాలు.

— టి

"దేశభక్త" — ఆంధ్రోద్యమానికి ఆయన సేవ

దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులు అనమాన త్యాగమూర్తి, వారి జీవిత చరిత్రయే, సమగ్రచరిత్ర. ఆ మహనీయుని నాయకత్వంలో ఆంధ్రావనిలో సాగించిన బహుముఖ ప్రజా ఉద్యమాలవల్ల ఆయన ఆంధ్రదేశ మహానాయకులలో ఒకరై, ఆంధ్రకు భారతదేశంలో ఒక విశిష్టస్థానం కల్పించగలిగారు. వారి జీవితం అపూర్వం, సమగ్రం.

శ్రీ పంతులుగారు అఖిల భారత నాయకులలో ఒకరు, ఆంధ్ర నాయకాగ్రేసరులలో ఒకడునై భారత స్వరాజ్య సిద్ధికి ఆంధ్రరాష్ట్ర సముపార్జనకు అనమానమైన కృషి సేశారు.

వందే మాతరోద్యమంలో ప్రవేశించి, ఉద్యమంవరకు యువకుల కంటె ఎక్కువగా అన్ని రంగాలలోను పాల్గొని ముందంజ వేసింది వయోవృద్ధులైన శ్రీ వెంకటప్పయ్య పంతులుగారే. కారాగార క్లేశాన్ని భరించారు అనుభవించి, అవధిదాటి విశ్వాసంతో తుది వరకు మహాత్ముని అనుసరించారు.

పర ప్రభుత్వానికి వన్ను లీయవలదని మహాత్ముడు ఆదేశించినప్పుడు దానిని అవధరణలో పెట్టి, పెదవందిపాడులో కార్యకర్తలన్ని సన్నాహపరచుకొని ఉద్యమాన్ని కదిపి ఆంధ్రుల ధైర్యోత్సాహాలు పంచుకొని మార్మోగునట్లు అయిన చేశారు.

ప్రత్యేక రాష్ట్రం వుంటే గాని, ఆంధ్రులకి అభివృద్ధి వుండదని మొదటినుంచి ఆంధ్రోద్యమానికి పాటుపడ్డారు. ప్రత్యేక ఆంధ్ర మహాసభకు అధ్యక్షులుగా, తదుపరి ఆంధ్రమహాసభకు అధ్యక్షులుగా ఆంధ్ర జనతకు అయన ఆదర్శకృషి కావించారు.

మొట్టమొదట ఆంధ్రదేశంలో మద్యపాన నిషేధం నుంచి "కృష్ణాపత్రిక" స్థాపించి, సంపాదకత్వం వహించి ఆంధ్రదేశంలో రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, వైజ్ఞానిక అభివృద్ధికి అఖండమైన కృషి సేశారు. శ్రీ వెంకటేశ్వర శతకాన్ని, విదియం డిసెయింట్-అనే హాలెండ్ వీరుని చరిత్రను వ్రాయడమేకాక, ఆంధ్ర గ్రంథరచయితలకు ఆయన పట్టగొమ్మగా వున్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని దృష్టిలో పెట్టుకొని నడపి వ్యామోహాలు పొంగిపోక, తన్ను గ్రామవాసి పోయేవారని విమర్శిస్తూ, నిర్భయంగా తన అభిప్రాయాలు తెలియచేసి, నిజపూర్వకమైన జీవితాన్ని గడిపినవారు పంతులుగారు. అన్యతంత్ర భారతంలో జన్మించి, స్వతంత్ర భారతంలో పరమపదించిన ధన్యజీవి. అట్టి మహనీయుని శత జయంత్యుత్సవాలను యావద్భారతంలో, విశేషించి ఆంధ్రదేశంలో ప్రతి పట్టణాలను, ప్రతిగ్రామంలోను జరపడం ఆంధ్రుల పని.

వార్తలలోని వ్యక్తి

పాకిస్తాన్ కొత్త సర్వసేనాని

జనరల్ యాహ్యాఖాన్

వెన్నెన్న ఢిల్లీలో మన సాయుధ దళాల అధిపతి జనరల్ కుమారమంగళంతో చర్చలు జరిపిన పాక్ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ ఎ. ఎమ్. యాహ్యాఖాన్ ఇంకా ఆ పదవిని స్వీకరించలేదు. వచ్చే నెలలోగాని అయన జనరల్ మూసా నుంచి ఆ పదవిని తీసుకోరు. అయితే, ఇలోపల కొంతకాలంగా అయన ఆచరణలో పాక్ సర్వసేనానిగానే వ్యవహరిస్తున్నారు. అందువల్లనే, తమతో చర్చలకు సర్వసేనానిని పంపవలసిందిగా ఇండియా ప్రభుత్వం అయూబ్‌ను కోరినప్పుడు అయన మూసాను బదులు యాహ్యాఖాన్‌ను పంపారు

యాహ్యాఖాన్ అయూబ్‌ఖాన్‌కు నమ్మకస్థుడు, ఉద్దరు పక్షానులే, అందువల్లనే 1958 లో అయూబ్‌ఖాన్ పాకిస్తాన్‌లో సర్వాధికారాన్ని స్వాధీనంచేసుకొనగానే యాహ్యాఖాన్‌ను చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నియమించారు. అంటే ఇది పాకిస్తాన్‌లో సర్వసేనాని పదవి.

యాహ్యాఖాన్ కాంతివాడి అని చెప్పబడేవు. అయన పాకిస్తాన్‌వారి "సాహసవీరుడు"లోనివాడు. అందువల్లనే, సుగ్రీవ లెఫ్టినెంటు జనరల్‌గాను ప్రక్కకు నెట్టివేసి, మేజర్ జనరల్‌గావున్న యాహ్యాఖాన్‌ను సర్వసేనానిగా అయూబ్‌ఖాన్ నియమించారు. అంతేకాదు— రేపు అక్టోబర్‌లో యాహ్యాఖాన్ పాక్ సర్వసేనాని పదవిని స్వీకరించాలంటే అతనిని ముందుకు మరి రెండు శ్రేయులు శ్రేయాలన్నమాట.

యాహ్యాఖాన్‌వల్ల అయూబ్‌కు ఇంతగా అభిమానం కలగడానికి కూడా ఒక కారణం లేకపోలేదు. కిందటి సెప్టెంబర్‌లో జరిగిన ఇండో-పాక్ సంఘర్షణలో అన్ని రంగాలకు పాకిస్తాన్ దాపెట్టి తగిలా. దండ్ రంగంలో మాత్రం దానికి తగిలిన దెబ్బ చిన్నదే. ఆ యుద్ధ రంగంలో పాక్‌సేనలకు అధ్యక్షత వహించింది యాహ్యాఖాన్. అందువల్లనే, ఇండో-పాక్ సంఘర్షణ తర్వాత యాహ్యాఖాన్ [illegible] ప్రత్యేక ప్రశంసలు కురిపించారు.

యాహ్యాఖాన్ కాంబర్లీ మిలిటరీ అకాడమీలో చదువుకున్నవాడు కాదు. అది తనకు అవసరమని అయన భావించడం లేదు. యాహ్యాఖాన్ విద్యాభ్యాసం చేసింది డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో. ఆ సమయంలో 1937 లో అతడు సరిహద్దు భారతీయ సైన్యంలో కమిషన్ అధికారైనాడు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో అయన పశ్చిమ ఎడారులలో పనిచేశాడు పాకిస్తాన్ ఆవిర్భవించే ట్యుటికి అయన లెఫ్టినెంట్ కర్నల్.

కొంతకాలం తీవ్రమైన పనిచేసిన తరువాత యాహ్యాఖాన్ తూర్పు పాకిస్తాన్ సేనాధిపతి అయినాడు. ఆ హోదాలో అయన చెప్పిన గడువుకన్నా ఎక్కువ రోజులు ఢిల్లీలో వున్నారు. ఈ సారి అధికారిక పర్యటనకు యాహ్యాఖాన్ మాటి సమాధానానే యిస్తాడు. అయితే, తాలిని ఈ మధ్యనే తనాన్ని అయన ఎంతవరకు పాటించగలడో చెప్పి చూడాలి.

పాకిస్తాన్‌లో జరుగుతున్న అపూర్వమైన సైనిక విన్యాసాలను గురించి వివరించడం యాహ్యాఖాన్ పని. ఈ విన్యాసాలు కిందటిసారి ఇండో-పాక్ సంఘర్షణ ఎక్కడ జరిగిందో అక్కడే జరగడం విశేషం. నాలుగు, లేదా అరు దినాల సైన్యం సైనిక విన్యాసాలు జరపడం అపూర్వమైన విషయంకాదని పాకిస్తాన్ చెప్పవచ్చు. అయితే, పంద దినాలమధ్యలో వాటిలో పది దినాలు విన్యాసాలు జరపడం వీరు, కాని, ఎక్కువ దినాలు లేదా పది దినాలలో నాలుగు దినాలు విన్యాసాలు జరపడం వేరుగదా!

నేడు ఇండియాపై రెండవసారి దాడికి పాకిస్తాన్ ఉద్యమించకపోవచ్చు. అయితే, కాశ్మీర్ కబళించుకోవడానికి తగిన సందర్భాన్ని అది విడనడలేనన్న విషయాన్ని మాత్రం విస్మరించరాదు. తాష్కెంట్ ఒప్పందాన్ని భగ్నంచేసే కాశ్మీర్ సమస్యను తదితర సంగతులకి తీసుకువెళ్ళవచ్చునని పాకిస్తాన్ వద్దేశ్యం. కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి భద్రతా మండలి ఇప్పటికి ఇండియాకు అనేకసార్లు ఇష్టమైనట్టు కిందటిసారి కనిపించింది.

ఇక, చైనా విషయం. అది కొంతకాలం వరకు అంతరంగిక వివాదాలలోనే చిక్కుకుని వుంటుంది. అయినప్పటికీ, ఢిల్లీవల్ల పీకింగ్ దోరణి మారేట్టు లేదు. ఇండియా-చైనా వివాదం విషయంలో పీకింగ్‌లో అభిప్రాయభేదాలేమీ లేవు. రష్యా-అమెరికాల తర్వాత ఇండియా తమకు శత్రువని పీకింగ్‌లోని రెండువర్గాలవారు భావిస్తున్నారు.

అందువల్ల, చైనాతో వివాద పరిష్కారానికి మనం ఎంత సిద్ధంగా వున్నప్పటికీ చాలా జాగ్రత్తగా వుండాలి. అంతేకాని, కేవలం వేదాంత ధోరణి పనికిరాదు.

పిత్తలాట

"ఉట్టికెగరలేనమ్మ...."

జనవాక్యం

"గుంటూరు జిల్లాలోని యాత్రా కేంద్రాలు"

"గుంటూరు జిల్లాలోని యాత్రా కేంద్రాలు" అనే పేరుతో ఒక గ్రంథాన్ని ప్రచురిస్తున్నాము. గుంటూరు జిల్లాలోని ప్రముఖ దేవాలయాల చరిత్రలు, ప్లానులను చేరిస్తున్నాము. ఈ విషయంలో అయా దేవాలయాధికారుల స్థల పురాణాలు, ఇతర విశేషాలను, ప్లానులను ఈ నెలాఖరులోగా సంపరంపవలసిగా కోరుతున్నాము. దారిఖర్చుకనగా పేరెన్నికగన్న దేవాలయాలన్నిటి ఫోటోలు ఈ గ్రంథంలో ప్రచురిస్తాము. ప్రచురణ అయిన వెంటనే సమాచారం పంపవలసిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

పి. వి. ప్రసాదరావు,
గుంటూరు.

జనగామ ఆసుపత్రిలో లేడీ డాక్టరు లేని కొరత

ఇప్పుడు ప్రభుత్వం ఆసుపత్రిలో గత జూన్ నెల నుంచి లేడీ డాక్టరు లేక. ప్రతిరోజు రాలూ వచ్చేవారు మంచి వస్తే గర్భిణీ స్త్రీలు, కుటుంబ నియంత్రణ గురించి వస్తే స్త్రీలు, ఇతర రోగులకు వారాలబ్బంది కలుగుతున్నది. ఒకే మగడాక్టరు ఉండడం వలన స్త్రీలకు వస్తే కొన్ని గుప్తస్థానాలను తెరిచిన ప్రశ్నలకు సహజ సిగ్గువలన తమ రోగ లక్షణం సరిగా డాక్టరుకు చెప్పలేక పోతున్నారు. దబ్బు వున్న రోగులు ఏ హైదరాబాదో, వరంగల్లో వెళ్ళి చికిత్స పొందుతున్నారు. డబ్బు లేనివారు నానా యాతనలు పడుతున్నారు. కనుక ప్రభుత్వం ఇప్పుడు తక్షణమే లేడీ డాక్టరును నియమించవలసినదిగా కోరుతున్నాము.

ఎం. యాదగిరి,
బి. సత్యనారాయణ,
జనగాం

"పాలకొల్లు గర్ల్స్ హైస్కూలు హెడ్మాస్టరును మార్చాలి"

ఇప్పుడు పురపాలక సంఘంవారి ఆధీనంలో వున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా వియమ్ కిందటనుంచి వ్యతిరేకంగా వుపయోగించి వియమించారు. ఈ హెడ్మాస్టరులో పదక ఇద్దరు ఉపాధ్యాయినులు జాతీయమా ఇచ్చి పట్టు, మనకోసరం అందుకు సిద్ధంగా వున్నట్టు తెలుస్తున్నది. కాబట్టి విద్యాశాఖాధికారి గారు జి. వి. ఏ. ఎం. జి. ఎ. ఎ. ఎ. ఎ. 1071/ఎ 4/63 ఇత్తరువు మేరకు ఈ గర్ల్స్ హైస్కూలు నుంచి హెడ్మాస్టరును తీసివేసి హెడ్మాస్ట్రెస్‌ను నియమించవలసినదిగా పురపాలక సంఘానికి ఆదేశించడం కూడా జరిగింది. కాని, ఉపాధ్యాయులు అతడ్ని తరుచుగా అనుసరించలేదు. ఒక ఉన్నత పాఠశాల విషయంలో విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వునే నిర్లక్ష్యం చేయడం నిజ్జ పౌరుల ఆశ్చర్యకరమైనదిగా వున్నది.

విద్యార్థినులు, ఉపాధ్యాయినుల సంక్షేమం దృష్ట్యా ఈ హెడ్మాస్టరును వెంటనే బదిలీ చేసి దాని కొన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయినిగా నియమించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

టి. వి. వి. ఎస్. శర్మ,
గౌరవ కార్యదర్శి, టౌన్ వెల్ఫేర్, రేస్ పేయర్స్ అసోసియేషన్,
పాలకొల్లు, పశ్చిమగోదావరిజిల్లా

మరొక దేశానికివెళ్ళి ఆ దేశయాత్రికులు విసాలేకుండా తమ దేశంలో అయిదారోజులు వుండడానికి అమెరికా అనుమతించగలదని వాషింగ్టన్ వార్త.

జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశం

ఉథాంట్ పదవీవిరమణ, వియత్నాం సమస్యలపై ప్రధానంగా చర్చ జరగగలదట

న్యూయార్క్, సెప్టెంబర్ 20 —

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 21 వ సమావేశంలో వియత్నాం సమస్య, రెండవదఫా ప్రధాన కార్యదర్శి పదవిని కొనసాగించడానికి ఉథాంట్ తిరస్కృతి ప్రధాన చర్చనీయాంశాలు కాగలవని అనుకొంటున్నారు.

నైజీరియా అధ్యక్షుడు నమ్మ పరికొన్ని ప్రధానాంశాలు ఇవి: చైనా ప్రాతినిధ్యం, నిరాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం, జాతివివక్ష, వలసల నిర్మూలన, శాంతి పరిరక్షణ,

వచ్చే ప్రధానకార్యదర్శి పదవిని రెండవసారి కొనసాగించడానికి ఉథాంట్ తిరస్కరించడంవల్ల సంక్షోభం ఏర్పడిన పరిస్థితులలో ఈ సమావేశం జరుగనున్నది.

శాంతి రోజే చేయబోవని సెప్టెంబర్ 6 ఒక లేఖ రాసిన ఉథాంట్ ఒక ప్రకటన చేస్తూ తమకార్యాయానికి పెక్కుకారణాలను పేర్కొన్నప్పటికీ, వియత్నాంలో యుద్ధం విస్తరిస్తుండడం దృష్ట్యా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్కువమంది ప్రతినిధులు భావిస్తున్నారు.

గత పరిణామాలలో వియత్నామ్ సమస్య ప్రధాన కార్యదర్శి పాత్ర. ఆ కార్యకలాపాలు విజయవంతమవడానికి సోవియెట్ యూనియన్, ప్రాచ్యులు విరాకరించడంవల్ల ఏర్పడిన పరిస్థితులను గురించికూడా ఉథాంట్ తన వ్యాఖ్యలలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చినతీర్పు స్వీకరించాలని ఆఫ్రికా దేశాల సమస్య జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రముఖ చర్చనీయాంశం కాగలదు.

నైజీరియా అధ్యక్షుడి దక్షిణాఫ్రికా వర్ణవివక్షా విధానాలను రద్దుచేసి, దాన్ని మానవహక్కుల కర్తవ్యం క్రిందకు తీసుకొని తగిన చర్యలు తీసుకోవడానికి ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలు సంసిద్ధమయినట్లు తెలియజేశాయి.

ఈ సమస్యకు అగ్రస్థానమివ్వాలని ఆఫ్రికా కోరుతున్నాయి. జనరల్ అసెంబ్లీ ఉపసంఘం సమావేశాలను సాధారణ సభ్యులు వీక్షించగలిగేలా ఏర్పాటు చేయడం, పాలనాంగం జరిగే సమావేశాలన్నిటి ఆ అంశం పరిశీలనకు విడిచిపెట్టగలరని భావిస్తున్నారు.

ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సారథ్యంలో పైజీరియా ఆఫ్రికా దక్షిణాఫ్రికా వ్యవహారాలను తొలగించాలన్న ప్రతిపాదనను ఈ విషయంలో అనుసరించబడనున్న వ్యూహాన్ని రూపొందిస్తున్నాయి. ఈ సారాంశం వంతులో ఇండియా కూడా పాల్గొనగలదు.

చైనా సభ్యత్వం సమస్య

వచ్చేసారి చైనా సభ్యత్వం సమస్య జనరల్ అసెంబ్లీలో చర్చకు రానున్నది. గతంలో చైనా చట్టబద్ధమైన హక్కులను పొందాలని కోరుతూ ఈ అంశాన్ని ఎజెండాలో చేర్చాలని తొమ్మిది దేశాలు కోరిన విషయం విదితమే.

గత ఏడాది ఈ సమస్యపై పీకింగ్ సభ్యత్వానికి అనుకూలంగా 47 ఓట్లు, వ్యతిరేకంగా 47 ఓట్లు రావడంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఈ ఓటింగ్‌లో 20 దేశాలు పాల్గొనలేదు. ఇవి చాలా ప్రధానమైన సమస్య కాబట్టి తీర్మానం ఆమోదానికి మూడింట రెండు వంతుల ఓట్లు అవసరమని జనరల్ అసెంబ్లీ తీర్మానించింది.

పీకింగ్ అనుకూల వర్గాలవారు ఈ సారి తమకు మెజారిటీ లభించవచ్చని భావిస్తున్నారు.

అయితే లోగడ కంటె ఈ సారి చైనాకు అనుకూలంగా ఎక్కువ ఓట్లు రాబోవని, లోగడకంటె చైనాకు అనుకూలంగా ఓట్లు తగ్గడానికే ఎక్కువ అవకాశాలు కలవని ఆఫ్రికాలో పెక్కు తిరుగుబాటులు జరిగిన పరిణామంగా పరిస్థితిలో మార్పు రాకపోవచ్చునని భావిస్తున్నారు.

నిరాయుధీకరణ సమస్య

మరొక ప్రధాన సమస్య నిరాయుధీకరణ. ద్వితీయ ప్రపంచ యుద్ధం ముగిసినప్పటినుంచి నిరాయుధీకరణ కోసం కృషి చేస్తున్నప్పటికీ సంపూర్ణ నిరాయుధీకరణ జరిగే సూచనలు కానరావడం లేదు.

అణ్వస్త్రాల విషయంలో తమ గుత్తాధిపత్యాన్ని వదిలిపెట్టుకోవడానికి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం సమయంలో అణ్వస్త్ర రాజ్యాలు ఆతురతగా వున్నట్టు కానవస్తున్నది.

అందువల్ల ఈసారి నిరాయుధీకరణపై జరగనున్న చర్చలో ప్రాచ్యపాశ్చాత్యాల మధ్య విభేదాలు మాత్రమేగాక, అణ్వస్త్ర రహిత రాష్ట్రాల మధ్య విభేదాలు స్పష్టమవుతాగలవని భావిస్తున్నారు.

నిరాయుధీకరణ సమస్య

మరొక ప్రధాన సమస్య నిరాయుధీకరణ. ద్వితీయ ప్రపంచ యుద్ధం ముగిసినప్పటినుంచి నిరాయుధీకరణ కోసం కృషి చేస్తున్నప్పటికీ సంపూర్ణ నిరాయుధీకరణ జరిగే సూచనలు కానరావడం లేదు.

అణ్వస్త్రాల విషయంలో తమ గుత్తాధిపత్యాన్ని వదిలిపెట్టుకోవడానికి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం సమయంలో అణ్వస్త్ర రాజ్యాలు ఆతురతగా వున్నట్టు కానవస్తున్నది.

అందువల్ల ఈసారి నిరాయుధీకరణపై జరగనున్న చర్చలో ప్రాచ్యపాశ్చాత్యాల మధ్య విభేదాలు మాత్రమేగాక, అణ్వస్త్ర రహిత రాష్ట్రాల మధ్య విభేదాలు స్పష్టమవుతాగలవని భావిస్తున్నారు.

నిరాయుధీకరణ సమస్య

మరొక ప్రధాన సమస్య నిరాయుధీకరణ. ద్వితీయ ప్రపంచ యుద్ధం ముగిసినప్పటినుంచి నిరాయుధీకరణ కోసం కృషి చేస్తున్నప్పటికీ సంపూర్ణ నిరాయుధీకరణ జరిగే సూచనలు కానరావడం లేదు.

అణ్వస్త్రాల విషయంలో తమ గుత్తాధిపత్యాన్ని వదిలిపెట్టుకోవడానికి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం సమయంలో అణ్వస్త్ర రాజ్యాలు ఆతురతగా వున్నట్టు కానవస్తున్నది.

అందువల్ల ఈసారి నిరాయుధీకరణపై జరగనున్న చర్చలో ప్రాచ్యపాశ్చాత్యాల మధ్య విభేదాలు మాత్రమేగాక, అణ్వస్త్ర రహిత రాష్ట్రాల మధ్య విభేదాలు స్పష్టమవుతాగలవని భావిస్తున్నారు.

అంతర్జాతీయ న్యాయస్థానానికి ఎన్నికలు

అంతర్జాతీయ న్యాయస్థానానికి అయిదుగురు న్యాయమూర్తులను ఎన్నుకోవలసి వుంది.

ఇప్పుడు పదవీ విరమణ చేయనున్న న్యాయమూర్తులలో ఆస్ట్రేలియాకు చెందిన సర్ పెర్సీ స్పెండర్ ఒకరు. ఆయన ప్రస్తుతం అంతర్జాతీయ న్యాయస్థానం అధ్యక్షుడు. నైజీరియా ఆఫ్రికాపై దక్షిణాఫ్రికా వర్ణవివక్ష అధికారాల వివరణలో దక్షిణాఫ్రికాకు అనుకూలంగా తీర్పు చెప్పడానికి ఆయన అధ్యక్షుడైనందువల్ల ఆయన ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల ఆగ్రహానికి గురయ్యారు.

వచ్చేవారానికి తిరిగి సర్ పెర్సీ పోటీ చేయకపోవడం లేదుకాని మరొక ఆస్ట్రేలియన్ సర్ కెన్నెత్ బెయిలీ పోటీ చేస్తున్నారు. అయితే ఆఫ్రికా, ఆసియా దేశాలు ఆస్ట్రేలియన్ ప్రతినిధిని ప్రతిపాదించాలని దృఢ నిశ్చయంతో వున్నాయి.

ఒరిస్సా ముఖ్యమంత్రి

అనారోగ్య కారణాలవల్ల అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవచ్చునట

భువనేశ్వర్, సెప్టెంబర్ 20—ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పదవీ త్రిపాఠీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు హాజరు కాకపోవచ్చునని ఇన్న ఇక్కడ తెలియజేశారు.

శ్రీ త్రిపాఠీ ప్రస్తుతం కొలంకుంటున్నప్పటికీ, అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యే స్థితిలోలేరని ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి నిన్న పరిశీలనేసిన ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ జోగేష్ చంద్రబెహర్లీ తెలియజేశారు.

రాజీనామా చేసిన మంత్రులు తమ రాజీనామాలను ఉపసంహరించుకున్న పిదప జరిగిన తొలి మంత్రివర్గ సమావేశానికి డిప్యూటీ ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

ఢిల్లీలో కేంద్ర మద్యనిషేధ సలహా సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి స్టేట్ మంత్రి శ్రీ జె.ఎల్. హాథీ (ఎడమనుంచి రెండవవారు)

ఢిల్లీకి అందుబాటు వియోజకవర్గంనుంచి శ్రీ నందా పోటీ

అహమ్మదాబాద్, సెప్టెంబరు 20- కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గుజరాత్‌లో రెండురోజుల పర్యటించేందుకు ఢిల్లీనుంచి రైలులో ఇన్న ఇక్కడికి వచ్చారు.

సైదాపూర్‌లో ఆయనకు ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ స్వాగతం చెప్పారు

ప్రస్తుతం తన వియోజకవర్గమైన కలోల్ కాంగ్రెస్ శ్రీ నందా నేడు పరిశీలించవలసి వుంది.

కలోల్‌కాంత్ లోకసభ వియోజకవర్గం నుంచి మి రెండుసార్లు పోటీ చేయదలచలేనని ఒక పత్రికా విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా హోంమంత్రిగా తనకున్న బాధ్యతల ఎన్నికల సమయంలో చాలాకాలం నియోజకవర్గంలో గడపడానికి తనకు అవకాశం ఇవ్వమని ఆయన అన్నారు. అందుచేత ఢిల్లీకి దగ్గరలోవున్న ఒక నియోజకవర్గాన్ని తాను ఎన్నుకోగలనని శ్రీ నందా అన్నారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 20—గవర్నమెంట్ ప్రయోజన కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రసూల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఒక మెమొరాండం సమర్పించారు.

ప్రయోజన ఇబ్బందులను తొలగించడానికి సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఉథాంట్ వైఖరిపట్ల సమితివర్గాల హర్షం

పదవిని కొనసాగించవలసిందిగా ఆయనకు నచ్చచెప్పవచ్చునని ఆశాభావం

న్యూయార్క్, సెప్టెంబర్ 20—

జనరల్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ముగిసేవరకు తాను పదవిలో వుండగలనని ఉథాంట్ చేసిన ప్రకటనపట్ల అయిదేళ్ళపాటు పదవిని కొనసాగించవలసిందిగా ఆయనను ఒప్పించడం సాధ్యపడవచ్చునని దౌత్యవర్గాలవారు ఆశిస్తున్నారు.

తన పదవీ విరమణ సమస్యపై ఉథాంట్ చేసిన ప్రకటన సంతృప్తికరంగా వున్నదని సోవియెట్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉథాంట్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పదవి నుంచి విరమించాలనుకొంటున్నానని, అయితే జనరల్ అసెంబ్లీ సమావేశం మధ్యలో కొత్తవ్యక్తికి ఈ బాధ్యతలను అప్పగించడం అభిలషణీయం కాదని తాను భావిస్తున్నానని, అందువల్ల డిసెంబర్ 20 వ తేదీవరకు పదవిని కొనసాగించగలనని అన్నారు.

అయితే తనకు తగిన వారసుని ఎన్నుకోవలసిందిగా అయన భద్రతామండలిని కోరారు. తాను ఇచ్చిన వ్యవధి ఇందుకు సరిపోగలదనుకూడా ఆయన చెప్పారు.

అయితే తన పత్రికా గోష్ఠిలో సమితి ప్రధాన కార్యదర్శి పదవిని విరమించాలన్న తన వైఖరిలో మార్పు వచ్చే అవకాశాలు వున్నట్టు చెప్పలేదు.

వ్యక్తిగత, రాజకీయ, తదితర కారణాలవల్ల పదవినుంచి రాజీనామా చేయాలని తాను నిశ్చయించుకొన్నట్టు ఆయన తిరిగి పేర్కొన్నారు.

తన నిర్ణయానికి గల కారణాలలో వియత్నాం యుద్ధం, అంతర్జాతీయ వాతావరణంపై దాని దుష్పరిణామాలు, పెక్కు వివాదాలలో సమితి విఫలం కావడం, ఆర్థిక చిక్కులను ఉథాంట్ పేర్కొన్నారు.

రాజకీయ వాతావరణం మెరుగుపడితే తాని ప్రభావం తనపై వుండబోదని ఆయన ఒక దశలో చెప్పినప్పటికీ, ఆ తర్వాత అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలలో ఆ ప్రకటనకు కొన్ని మార్పులు చేశారు.

"అంతర్జాతీయ వాతావరణం మెరుగుపడితే దాని ప్రభావం నాపైనయితే కొంతవరకు వుండవచ్చు- అయితే నా నిర్ణయంలో మార్పుకు అదే మొత్తం కారణం కాబోదు. రాజకీయ రంగంలో పరిస్థితి మెరుగుపడితే నా నిర్ణయాన్ని పునఃపరిశీలించడానికి అది తోడ్పడవచ్చు" అని ఉథాంట్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

అదే పద్ధతిపై పత్రికలవాడు అడిగిన మరొక ప్రశ్నకు "ఈ విషయాన్ని గురించి మీతో మరొక సారి చర్చిస్తాను" అని సమితి ప్రధాన కార్యదర్శి సమాధానంచెప్పారు.

ఈ పత్రికాగోష్ఠిలో ఉథాంట్ తన తదనంతర పదవి విరమణ సమస్యపై ఉథాంట్ చేసిన విజ్ఞప్తిపట్ల ఉథాంట్ హర్షం వెలిబుచ్చారు.

యుద్ధం, శాంతి సమస్యలను పోప్‌పాల్ జాగరూకతతో పరిశీలిస్తున్నారని, ఆయన చేసిన విషయాలను జాగ్రత్తగా పరిశీలించాలని ఉథాంట్ పేర్కొన్నారు.

నియత్నాం సమస్యపై ఆసియన్ రాజ్యాల శాంతిసభ

వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడానికి ఆసియన్ రాజ్యాల సమావేశం జరగాలన్న ప్రతిపాదన పట్ల ఉథాంట్ హర్షం వెలిబుచ్చుతూ, అయితే ఆ ప్రతిపాదనచేసిన దేశాలు ఒక ప్రత్యేకమైన దృక్పథానికి కట్టుబడి వున్నందువల్ల అది ఆచరణ సాధ్యంకాదని ఉథాంట్ అన్నారు.

మధ్యవర్తిత్వం నెరపదలచిన దేశం లేదా దేశాలు వాదానికి పరిష్కరించవలసిన అన్ని అంశాలపట్ల విశ్వాసాన్ని చూరగొని వుండాలని అప్పుడే అట్టి సమావేశాలవల్ల సత్ఫలితాలు కలుగుతాయని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

వివాదంతో సంబంధంగల దేశాలతో శాంతి ప్రతిపాదకులలో విశ్వాసం లేని పక్షంలో ఎట్టి పురోగతిని సాధించడం సాధ్యపడదని కూడా ఉథాంట్ స్పష్టం చేశారు.

ప్రశాంతంగా పోయే జనరల్ ఎన్నికల నిర్వహణ

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సుందరం ఆశాభావం

భువనేశ్వర్, సెప్టెంబర్ 20—ఇంతకు పూర్వం జరిగిన మూడు జనరల్ ఎన్నికల మాదిరిగానే నాల్గవ ఎన్నికకూడా ప్రశాంతంగా, ఎట్టి ఒడుదుడుకులు లేకుండా జరుగుతుందని ఇండియా చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం మొన్న ఇక్కడ అన్నారు.

వచ్చే నెలలోగా ఎన్నికలు జరుగనున్నాయి.

ఒరిస్సా చీఫ్ ఎలెక్షన్ ఆఫీసర్ శ్రీ అమర్ సింగ్ రాష్ట్రంలో నాల్గవ జనరల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటుచేసిన జిల్లా ఎలెక్టోరల్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సుందరం పైవిధంగా అన్నారు.

ఇంతకు ముందు జరిగిన మూడు ఎన్నికలలో పరిపాలనా యంత్రాంగం బాగా పనిచేసిందనీ, ఎన్నికలు స్వేచ్ఛగానూ, న్యాయసమ్మతంగానూ, ప్రశాంతంగానూ జరిగాయని ఆయన అన్నారు.

ప్రసుత దేశంలో నిరాడంబరంగా జరిగే ఎన్నికలు ప్రపంచ చరిత్రలో ఎన్నికల సమయంలో అల్లర్లు చెలరేగనవని భావించడానికి ఆస్కారం లేదని ఆయన అన్నారు.

ఒరిస్సా అంతటా ఒకే రోజు ఎన్నికలు జరిగే ఏర్పాటు జరగడం సక్రమమైన విధానమని ఆయన అన్నారు. ఇంతవరకు ఒకే రోజు పోలింగ్ జరిగింది మూడు కేంద్ర రాష్ట్రాలలో మాత్రమేనని శ్రీ సుందరం అన్నారు.

ఇటీవల ఏర్పాట్ల ప్రకారం ఏ దినం 26 వ తేదీన ఉదయం ఆరుగంటల మొదలుకొని సాయంత్రం ఎనిమిది గంటలవరకు ఎట్టి వ్యవధానం లేకుండా పోలింగ్ జరుగుతుంది.

ప్రస్తుత పరిణామాలు స్కేళ్ళను మరింతదడవల్ల ప్రభుత్వోద్యోగులలో నిర్వర్గులలో ఎలిగిన ఆశాభంగాలు కేరళ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 18 వ తేదీన త్రివేండంలో సమావేశమై తమ అందోళన తెలియజేయవలసిన అవసరం వుందని.

శాంతి కోసం ఆహారం కార్యక్రమం

వచ్చే రెండేళ్ళలో 500 కోట్ల డాలర్లు ఖర్చుకు అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, సెప్టెంబరు 20- శాంతికోసం ఆహారం కార్యక్రమం క్రింద వచ్చే రెండేళ్ళలో మొత్తం అయిదువందల కోట్ల డాలర్ల విలువ మేరకు విదేశాలకు సహాయం చేయాలన్న ప్రతిపాదనను అమెరికన్ కాంగ్రెసు సంయుక్త సమావేశం నిన్న ఆమోదించింది.

ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ పౌరిగించాలని ఈ కార్యక్రమం పేరును "స్వేచ్ఛకోసం ఆహారం"గా మార్చాలని ప్రెసిడెంట్ జాన్సన్ కోరారు.

ఈ బిల్లు క్రింద అమెరికాలో మిగులు ధాన్యాలను విదేశాలకు విక్రయించడానికి 190 కోట్ల డాలర్లు, సమితి ద్వారా బహుమతుల రూపంలో ఇవ్వడానికి 60 కోట్ల డాలర్లు ఖర్చు చేస్తారు.

లోగడ అమెరికన్ కాంగ్రెసు ఆమోదించిన దానిలో ఋణాల రూపంలో 170 కోట్ల డాలర్లను, బహుమతుల రూపంలో 72.2 కోట్ల డాలర్లను ఇవ్వడానికి ఖర్చుచేయవలసివుంది.

"ఒరిస్సా ప్రభుత్వాన్ని రద్దుచేయాలి"

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

భువనేశ్వర్, సెప్టెంబర్ 20— ఒరిస్సాలో ప్రజాభిప్రాయాన్ని కోల్పోయిన కాంగ్రెసు ప్రభుత్వాన్ని రద్దుచేయాలని రాష్ట్ర స్వతంత్రపార్టీ విజ్ఞప్తి చేసింది.

గత శనివారం జరిగిన స్వతంత్రపార్టీ కార్యవర్గం సమావేశంలో ఇటీవల ఒరిస్సా మంత్రివర్గంలో ఏర్పడిన సంక్షోభం ప్రస్తావనకు వచ్చింది ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ మంత్రివర్గంలోని సభ్యుల బహిరంగంగా పరస్పర విమర్శలు జరిగిన తరువాత పరిపాలన సక్రమంగా జరగడం అసంభవమైన విషయమని వీరు భావించారు.

అంశేగక ఇటువంటి పరిస్థితిలో మంత్రివర్గం ప్రజల మన్ననలను పొందలేదు పరిపాలనా విశ్వాసాన్ని కూడా చూరగొనలేదని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం అభిప్రాయపడుతున్నది.

అందుచేత ప్రజాస్వామ్యాన్ని తమను పరిపాలించుకోవడానికి కాంగ్రెసు పార్టీకి పదవీ భ్రష్టత కలిగించాలని స్వతంత్ర పార్టీ కార్యవర్గం ప్రకటన విజ్ఞప్తి చేసింది.

సామాన్య ప్రజాపక్షానికి సంబంధించి తదనంతరకు ఒరిస్సా మంత్రివర్గ సంక్షోభం పేరుప్రతిష్ఠలు కోల్పోయి, రాజకీయంగా అవాంఛనీయ వ్యక్తులుగా ప్రజలు పరిగణించబడిన ఒక ముఠా పార్టీలో కుట్రలు, కుయుక్తుల ద్వారా తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి చేసే ప్రయత్నమని స్వతంత్ర తెలుస్తున్నదని స్వతంత్ర పార్టీ అభిప్రాయపడింది

ఈ సందర్భంలో ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలు ఒక విషయాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయని వారు అన్నారు. అధికారాన్ని అన్యాయంగా తీసుకొని తిరిగి దానిని కైవసం చేసుకోడానికి ఎన్నికలు అసంతృప్తి మార్గంనైనా ప్రయత్నించడానికి ఉపయోగపడుతుందని, ముఖ్యమంత్రి కూడా తన నిజాయితీకి భంగం కలుగుతుందేమోనన్న అపమానాన్ని ప్రకటించే విధంగా ఈ పద్ధతులు వున్నాయని వారు అన్నారు.

ఇరాన్‌కు అమెరికా యుద్ధ విమానాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 20— ఇరాన్‌కు అమెరికా సూపర్‌సోనిక్ యుద్ధవిమానాలను, విమానాలనుంచి ప్రయోగించడానికి వీలైన బాంబులను విక్రయించడానికి ఇన్న ఇక్కడ అధికారవర్గాలవారు చెప్పారు.

దీర్ఘకాలిక అయుధ సహాయ కార్యక్రమంలో భాగంగా ఈ విమానాలను విక్రయిస్తున్నట్టు కూడా ఆ వర్గాలవారు చెప్పారు.

ఈ సహాయంవల్ల ఇరాన్ సెంటో యూనియన్ నుంచి రాకెట్లను ఇరిదు చేయవలసిన అవసరం వుండదు.

చైనా, హనోయ్‌ల మధ్య రైళ్ళపై అమెరికన్ యుద్ధవిమానాల దాడి

సైగాన్ సెప్టెంబర్ 20—

అమెరికా యుద్ధ విమానాలు నిన్న చైనా, హనోయ్‌ల మధ్య రైళ్ళపై బాంబులు వేసినట్టు నేడిక్కడ అమెరికా సైనిక ప్రధాన కార్యాలయం వారు ప్రకటించారు.

హనోయికు ఈశాన్యదిశగా 60 మైళ్ళ దూరంలో రైళ్ళపై ఈ దాడులు జరిగినవి. ఈ దాడుల పరిణామం ఒక రైలు దగ్ధమైనదని సైన్యాలు చెప్పారు.

చాలా ప్రేలుళ్ళు సంభవించినవని, రైలు మార్గం పూర్తిగా ధ్వంసమై పుండదచ్చునని ఆ కార్యాలయం ఆ ప్రకటనలో పేర్కొన్నది

హనోయికు దక్షిణంగా గూడ్సుయార్డ్‌పై విన్న నాలుగవరోజు బాంబులు వేయడం జరిగింది.

సైగాన్‌కు 200 మైళ్ళు ఈశాన్యదిశగా వ్యాపించిన ప్రాంతంలో విన్న జరిగిన పోరాటంలో వియత్నాంగ్ గెరిల్లాలుగాని, ఉత్తర వియత్నాం సైనికులుగాని 15 మంది మరణించారు.

పోరపాటుగా జరిగిన దాడులలో ఆరుగురు అమెరికన్ల మృతి

దక్షిణ వియత్నాంలో మొన్న, నిన్న జరిగిన మూడు సంఘర్షణలలో పొరపాటుగల్లు అమెరికన్ బాంబులు, శతఘ్ని కాల్పులకు ఆరుగురు అమెరికన్ సైనికులు మరణించారని, 23 మంది గాయపడినారని విన్న ఇక్కడ అమెరికా సైనిక వర్గాలవారు వెల్లడించారు.

ఈ సంఘటనలపై తక్కువ జరపవలసిందిగా అమెరికా సైనికాధికారి ఆదేశాలు పంపారు.

పోరాటం సందర్భంలో అమెరికా వేసిన "నాపాం" బాంబు పరిణామంగా ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు, ఇద్దరు గాయపడినారు. నిన్న ఉదయం శతఘ్ని కాల్పులలో పొరపాటున శతఘ్నిగుళ్ళు అమెరికా సైనికులపై పడిన పరిణామంగా ముగుగురు సైనికులు మరణించారు. 19 మందికి పైగా గాయపడినారు.

జులై ఒకటవతేదీనుంచి ఇట్టి సంఘటనలు 12 కు పైగా జరిగాయి. మొత్తం నల్లగా సందర్భాల మందికిపైగా మరణించడమో, గాయపడడమో జరిగింది.

వైమానిక మండలం సమీపంలో హనోయ్ సైనికుల మృతదేహాలు

వైమానిక మండలం సమీపంలో మూడు రోజుల పోరాటం తర్వాత అక్కడ ఉత్తర వియత్నాం సైనికుల మృతదేహాలు 171 కి పైగా కనబడ్డాయి.

అమెరికా విమానాలచే చైనా గగనపరిధి అతిక్రమణ: వాషింగ్టన్ విచారణ

వాషింగ్టన్, సెప్టెంబరు 20— తమ విమానాలు ఈ నెలలో రెండుసార్లు పొరపాటున చైనా గగనపరిధిని అతిక్రమించి వుండవచ్చునని అమెరికా నిన్న ప్రకటించింది. ఆ విమానాలు తమ గ్రామాలపై దాడిచేసినట్టు పీకింగ్ చేసిన ఆరోపణల దృష్ట్యా విదేశాంగశాఖ పై ప్రకటన చేసింది.

చైనా ఆరోపణలకు ఉత్తర వియత్నాం సమర్థన

అమెరికా విమానాలు ఇటీవల చాలా సార్లు తమ భూభాగంపై దాడి చేసినవన్న చైనా ప్రకటనలను ఉత్తర వియత్నాం ఖండించింది.

ఉత్తర వియత్నాం సైనిక వార్తా సంస్థ శ్రీ వాన్‌డాయ్ ఎన్నెడాన్ అమెరికా విమానాలు ఎప్పుడు చైనా గగన పరిధిని అతిక్రమిస్తున్నవని వివరించింది.

గెరిల్లాలచే 17 మంది వియత్నాం పౌరుల కాల్చివేత

వియత్నాంగ్ గెరిల్లాలు స్థానికంగా సమీపంలో వున్న 17 మంది వియత్నాం పౌరులను కాల్చివేసినట్టు దక్షిణవియత్నాం ప్రభుత్వ ప్రతినిధి నిన్న సైగాన్‌లో చెప్పారు.

ఉత్తరవియత్నాంలో రెండు అమెరికన్ విమానాల కూల్చివేత

ఉత్తరవియత్నాంలో మొన్న మరి రెండు అమెరికన్ విమానాలు కూలి లేయబడినట్టు ఉత్తరవియత్నాం వార్తాసంస్థ తెలియజేసింది

వాటితో మొత్తం 1487 అమెరికన్ విమానాలు కూల్చివేయబడినట్టు ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

బీహారు స్పీకరుచే ముఖ్యమంత్రి ఆహ్వానం తిరస్కృతి

అది ఇంగ్లీషులో ఉండటం

పాట్నా, సెప్టెంబర్ 20 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి స్వాగతం ఇవ్వడానికి విమానాశ్రయానికి రావలసిందిగా ముఖ్యమంత్రి పంపిన ఆహ్వానాన్ని బీహారు అసెంబ్లీ స్పీకర్ శ్రీ లక్ష్మీనారాయణ సుధాంశు తిరస్కరించారు.

ఈ ఆహ్వానం ఇంగ్లీషులో ఉండడమే ఈయన తిరస్కారానికి కారణం. తరువాత శ్రీ సుధాంశు పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ రాష్ట్రం భాష హిందీ అయినప్పటికీ ఆహ్వానాన్ని ఇంగ్లీషులో పంపడం ద్వారా తాను దానిని తిరస్కరిస్తున్నట్టు దాని మీద ఒకసారి పెట్టి పంపించినట్టు తెలియజేశారు.

అదే విధంగా ఢిల్లీలో ఉండి వచ్చిన తరువాత ఆహ్వానాన్ని కూడ ఆయన తిరస్కరించారు. తరువాత ఆయనకు హిందీలో రాష్ట్రపతి భవనం నుంచి ఒక ఆహ్వానం వచ్చింది.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

అందమైన వస్త్రములు, సరమైన ధరలకు యాత్రికులు కొనదగిన దోటి.

మీనాక్షి ఫ్యాన్సీ స్టోర్సు.

Prop: K. Rajagopal Naidu & Bros Tirumalai Hills. A. P.

కావలెను

మాంటెస్సోరీ స్కూల్ - గుడివాడ (ఇంగ్లీషు మీడియములో రికగ్నయిజ్ కాబడినది)

దిగువనున్న పోస్టులకు ఉపాధ్యాయినులు కావలెను.

1. హెడ్ మిస్ట్రెస్-(బి ఇడి.) 1 సెకండరీ గ్రేడ్ టీచర్ (ఇంగ్లీషు మీడియమ్ ట్రెయిన్డ్)
1. మాంటెస్సోరీ ట్రెయిన్ టీచర్

అనుభవము పరిగణింపబడును. గవర్నమెంట్ స్కేలుతో బట్టి జీతం మియ్యబడును.

కన్వీనర్-మాంటెస్సోరీ స్కూల్, మహిళా సంఘము, గుడివాడ, కృష్ణాజిల్లా — 19-9-68,

పెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు యాజమాన్యముక్రిందనున్న సెకండరీ స్కూళ్ళకు వైద్యపరికరము లూ, రేటు కంట్రాక్టు ద్వారా మీద సప్లయి చేయబడుతుగాను, అట్టి వస్తువులు సప్లయిచేయ కనిపేరిల నుండి సీలు చేసిన పెండర్లు 10-10-68 తేదీ లేక అంతకు ముందు గాని యీ ఆఫీసుకు చేరవలెను. సదరు రేటు కంట్రాక్టు, పెండరు ఫారాలు పైన తేదీనుండి ఒక సంవత్సరం అమలులో వుండును. ఇందుకు షరతులూ, నిబంధనలూ, మరియు కావలసిన వస్తువుల కలిగిన జాబితా కార్యదర్శి, జిల్లాపరిషత్తు, తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ వారివద్ద మంచి ధరకు దొరుకుతుంది.

(సం) కె. వెంకట్రావు, కార్యదర్శి, జిల్లా పరిషత్తు కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా., 15-9-68

"పాక్, చైనాలనుంచి ఏప్రమాదం సంభవించినా ఎదుర్కొనగలం"

దేశరక్షణకు మనం సర్వసన్నద్ధంగా వున్నామని ప్రధాని ఇందిర ప్రకటన

పాట్నా, సెప్టెంబర్ 19— చైనా, పాకిస్తాన్‌లనుంచి రాగల ఎట్టి ప్రమాదాన్ని ఎదుర్కొనడానికైనా ఇండియా సిద్ధంగా వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ ఉద్ఘాటించారు.

పత్రికా ప్రతినిధులతో ఆమె ప్రసంగిస్తూ ఇటీవల వచ్చిన పాకిస్తాన్ గవర్నర్‌గా ఆవరల్ మహమ్మద్ మూసాను నియమించడంవల్ల పాకిస్తాన్‌నుంచి మనకు ప్రమాదం హెచ్చివరో, తగ్గివరో చెప్పడంకష్టమన్నారు.

ఒక ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ చైనా అక్యరాజ్య సమితిలో లేకపోవడం మరింత ప్రమాదకరమని తాను భావిస్తున్నానన్నారు.

నియత్నాం సమస్యా పరిష్కారానికి ఇండియా కొత్తగా ఏవైనా ప్రతిపాదనలు చేయనున్నదా అని అడగగా కొత్తగా యత్నాలు ఇరిపే వళ్ళ లేదన్నారు.

ఈ విషయంలో, ఇండియా ఇదివరకే తిరిగి చేరాలని ఇండోనీసియా అభిలషిస్తున్నదని, మంగళవారంనాడు జరుగనున్న సమితి అసెంబ్లీ సమావేశానికి ఇండోనీసియా హాజరుకాగలదని ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ అదం మాలిక్ నేడిక్కడ చెప్పారు.

"సమితి అసెంబ్లీకి మేము హాజరైతే, పరిశీలకులుగా కాకుండా సభ్యులుగా హాజరౌతాము" అని డాక్టర్ మాలిక్ అన్నారు.

ఇండోనీసియా ప్రజాధివర్గానికి తాను నాయకత్వం వహించ మన్నట్లు ఆయన వెల్లడించారు.

సమితిలో ఇండోనీసియా చేరిక

అక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 19— అక్యరాజ్య సమితిలో తిరిగి చేరు చేరమన్నట్లు ఇండోనీసియా నేడు తెలియజేసింది.

డాక్టర్ మాలిక్ ప్రకటన

జెనీవా, సెప్టెంబర్ 19— సమితిలో తిరిగి చేరాలని ఇండోనీసియా అభిలషిస్తున్నదని, మంగళవారంనాడు జరుగనున్న సమితి అసెంబ్లీ సమావేశానికి ఇండోనీసియా హాజరుకాగలదని ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ అదం మాలిక్ నేడిక్కడ చెప్పారు.

"సమితి అసెంబ్లీకి మేము హాజరైతే, పరిశీలకులుగా కాకుండా సభ్యులుగా హాజరౌతాము" అని డాక్టర్ మాలిక్ అన్నారు.

ఇండోనీసియా ప్రజాధివర్గానికి తాను నాయకత్వం వహించ మన్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఖాళీ స్థానం

రాజీకై కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లక్ష్మణదాసు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, సెప్టెంబర్ 19 — ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. లక్ష్మణదాసు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలో ఖాళీగావున్న 11 సభ్యుల జరుగనున్న పోటీ రోజురోజుకూ అసాధారణమైన పరిణామాలను సృష్టిస్తున్నది. ఈ ఎన్నికలు కాంగ్రెసు కార్యకర్తలలో విపరీతమైన వాతావరణాన్ని సృష్టించి అనేక వైమనస్యతకు తావు కలిగించే విధంగా తయారయ్యాయి.

ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలు ఏర్పాటుగానాలగా ఉన్నాయని శ్రీ కామరాజ్ వ్యాఖ్యానించడం సమంజసంగానే ఉన్నది. అందుచేత ఆయన రాజీ ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక సీనియర్ కాంగ్రెసు కార్యకర్తగా నేనీ రాజీ ప్రయత్నాలకు స్వాగతం చెబుతున్నాను.

ఇందుకు కాంగ్రెసు కార్యకర్తలు, నాయకులు, పత్రికలు సహకరించాలని కోరుతున్నాను."

శ్రీ లక్ష్మణదాసు ప్రకటన

శ్రీ పి. ఎస్. అప్పారావు విస్మయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19—పి. పి. పి కార్యదర్శి శ్రీ జకలావు లక్ష్మణదాసు సమయోచితమైన ఎన్నికల సంఘాన్ని ఏర్పరచడానికి విప్పుతున్నారన్న వార్త రమణకు ఆశ్చర్యం కలిగించిందని శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి. పి. పి. సభ్యులు శ్రీ పైడి నరసింహ అప్పారావు నేడు ఇక్కడ పత్రికా ప్రకటన చేశారు.

ఎన్నికల కాలంలోకు సందిగ్ధావస్థలోనే శ్రీ లక్ష్మణదాస్ ఉంటూ వస్తారు. కాని ఏమి కారణం చేతనో సమయోచిత వర్గం తోటకి మరల దూరినట్టు పత్రికా ప్రకటన మూల తెలియవస్తున్నది, అని శ్రీ అప్పారావు అన్నారు.

అది నిజమైతే మరి ఇద్దరు, ముగ్గురు పి. పి. పి సభ్యులు తమజిల్లానుంచి బ్రహ్మానందరెడ్డి గారి వర్గంలోనికి చేరుటకు అవకాశం ఉన్నదని అయన పేర్కొన్నారు.

ప్రతిపక్షాలపై కామరాజ్ విమర్శ

కోయంబత్తూరు, సెప్టెంబర్ 19 — స్వతంత్ర పార్టీ, కమ్యూనిస్టు పార్టీలను రెండు దుష్ట శక్తులుగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు అభివర్ణించారు. ఆ దుష్ట శక్తులు రెండూ దేశంలో రహస్యంగా ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని. కావున వాటిని అభివృద్ధిచెందక ముందే నిర్మూలించాలని శ్రీ కామరాజ్ అన్నారు.

శ్రీ కామరాజ్ ప్రస్తుతం కోయంబత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇక్కడకు అయిదు మైళ్ళ దూరంలోవున్న పేరూరు పమీపంలో ఒక గ్రామ కాంగ్రెసు కమిటీ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిపిన సమ్మట, ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ పై విధంగా అన్నారు.

స్వతంత్రపార్టీ డబ్బుతో ప్రభుత్వాన్ని అణచివేయడానికి చేయాలని అభిలషిస్తున్నదని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు. కమ్యూనిస్టులు హింసాత్మక పద్ధతులద్వారా అధికారాన్ని కైవసం చేసుకోవాలని అనుకుంటున్నారని అయన చెప్పారు.

ఈ తమ లక్ష్యాన్ని సాధించడానికి హర్తాళ్లు, బంద్‌లు, ప్రదర్శనలు మున్నగు ఆందోళనకర పద్ధతులను ప్రోత్సహిస్తున్నదని శ్రీ కామరాజ్ ఆరోపించారు.

కాంగ్రెసు ఎన్నికల నిధికి పేరూరు కాంగ్రెసు కమిటీ రు 5001 ల నగదును శ్రీ కామరాజ్‌కు బహూకరించింది.

దేశంలో పోలీసింగ్ మరియు స్థిర స్థావరక కమ్యూనిస్టులు ప్రజల శత్రువులుగా శ్రీ కామరాజ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యోద్యమం రోజులలోనూ కమ్యూనిస్టులు కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారని. ప్రజల మధ్యనే మావికికూడా కమ్యూనిస్టులు తీవ్ర వ్యతిరేకులని అయన పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల విషయమై ప్రస్తావించి దేశంలో ప్రస్తుత ఆహార పరిస్థితికి కారణం వర్షాలు లేకపోవడమేనని, అధికారంలో ప్రతిపక్షాల వారున్నప్పటికీ ఈ పరిస్థితిని నివారించ గలిగివుండేవారు కారని శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లో పెక్కుచోట్ల ఉద్రిక్తత

విద్యార్థుల ఆందోళన కారణంగా

భోపాల్, సెప్టెంబర్ 19— మధ్యప్రదేశ్‌లోని పెక్కు పట్టణాలలో నేడు తిరిగి విద్యార్థుల అలజడులు ఉద్రిక్త పరిస్థితిని దాల్చినవి

ఇందోర్, విదిషా, గుణాలో విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. గ్వాలియర్, ఉజ్జయినిలలో కూడా ఉద్రిక్తత ఏర్పడింది.

ఇందోర్‌లో నేటి పరిస్థితి కారణంగా అక్కడ రక్షణ మంత్రి కార్యక్రమాలన్నీ రద్దుచేయబడ్డాయి.

ఉజ్జయిని పట్టణంలో కర్ఫ్యూ పొడిగింపు

ఇందోర్ నగరంలో నేటి ఉదయం కర్ఫ్యూ విధించినప్పటికీ విద్యార్థులలో చెలరేగిన ఉద్రిక్తత ఇంకా తగ్గని దృష్ట్యా ఉజ్జయిని పట్టణంలోకూడా నేటి మాత్రి తొమ్మిది గంటలవరకు కర్ఫ్యూను పొడిగించినట్టు ఉజ్జయిని జిల్లా మాజిస్ట్రేటు నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

పట్టణంలో కర్ఫ్యూను రద్దుచేసినప్పటికీ ఇందోర్‌లో జరిగిన సంఘటనలు తిరిగి ఇక్కడ తలెత్తి వచ్చునన్న ఉద్దేశంతో కర్ఫ్యూను పొడిగించినట్టు అయన చెప్పారు.

కాలేజీల మూసివేత

యూనివర్సిటీలో నిర్వహించబడుతున్న మాధవ్ కాలేజీని నేటినుంచి వారం రోజులపాటు మూసివేయనందుకు విక్రమ్ యూనివర్సిటీ సైన్ కౌన్సిలర్ ఉద్యోగాలు కోల్పోయినట్టు జిల్లా మాజిస్ట్రేటు చెప్పారు. తక్కిన విద్యా సంస్థలను కూడా వారం రోజులపాటు మూసివేయడానికి నిర్ణయించబడింది.

తమ చేతనాలను పెంచాలని, అనిస్టెంట్ రిజిస్ట్రార్‌ల రైలెక్టు రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేయాలని కోరుతూ కేరళ సహకార శాఖకు చెందిన 90 మంది ఇన్‌స్పెక్టర్లు, అదిపట్లు 18వ తేదీన వుదయం రాజభవన్ సమీపంలో నిరాహార దీక్ష ప్రారంభించినట్టు త్రివేంద్రం వార్త

మూడవ పద్ధతి కమ్యూనిజం

కాంగ్రెసు ఎన్నిక ప్రణాళికపై శ్రీ మసానీ వ్యాఖ్య

రాజకోట, సెప్టెంబర్ 20 — స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ విప్ప రాత్రి ఇక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ దేశంలో కమ్యూనిజం మూడు రూపాలను దాల్చిందని తెలిపారు.

వాటిలో ఒకటి మాస్కోదని, రెండవది పీకింగ్‌దని, మూడవది కామరాజ్‌దని అయన అన్నారు.

శ్రీ మసానీ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికపై వ్యాఖ్యానిస్తూ, అది పాత వాటిన్నిటికీ తెల్లని దుప్పటివేసినదన్నారు.

బ్యాంకింగ్‌ను సంఘటనం చేయాలని, పట్టణాదాయాలపై గరిష్ఠ పరిమితిని విధించాలనే భావాలు కమ్యూనిస్టుపార్టీ మానిఫెస్టోలోని వాటివలె వున్నాయని అయన తెలిపారు.



ఇథియోపియా ప్రభుత్వ సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ హబ్తే వోల్డ్ (కుడివైపర)తో కేంద్ర సమాచార మంత్రి శ్రీ రాజ బహదూర్

ఇండియా ప్రభుత్వ ఆర్థికవిధానాలకు బాహ్య సమర్థన

పాట్నా, సెప్టెంబరు20— అదార్యవినోబా భావే ఇండియా ప్రభుత్వ ఆర్థిక విధానాలను బలపరచినట్లు తెలియవచ్చింది.

కడచిన పదిహేను సంవత్సరాలుగా ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా రూపాయి విలువ తగ్గింపు అనివార్యమైందని అయన భావిస్తున్నారు.

ఈ చర్య తీసికొనడం సమాత్రం ఆలస్యమైన పరిస్థితి మరింత అధ్వాన్నమై వుండేదన్న అభిప్రాయాన్ని అయన వ్యక్తపరచారు.

నేపాల్‌లో ఇండియా రాయబారి శ్రీ శ్రీమన్నారాయణ్ దర్బాంగా జిల్లాలోని పూసాపోర్టులో తన సన కలుసుకున్నప్పుడు పర్వోదయ నాయకుడు ఈ పై అభిప్రాయాలను వ్యక్తపరచారు.

రూపాయి విలువను తగ్గించడంలో ప్రధాని తీసుకొన్నచర్య సాహసోపేతమైనదన్న అభిప్రాయాన్ని పర్వోదయ నాయకుడు వెలిబుచ్చారు.

బొగాకుపై శాస్త్రీయ పరిశోధనలో అంతర్జాతీయ సహకారాన్ని గురించి 19వ తేదీ రాత్రి జరిగిన సమావేశానికి గ్రీక్ ప్రధాని పైపోపోలస్ హాజరైనట్లు ఏథెన్సు వార్త.

గ్రామీణ నీటి సరఫరా పథకాలకు రు. 2 లక్షలు

కేటాయింపునకు కృష్ణాజిల్లా పరిషత్ అయిదవ స్థాయీ సంఘం ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) మచిలీపట్నం, సెప్టెంబరు 20— సమాజాభివృద్ధి కార్యక్రమంక్రింద 1966-67 సంవత్సరానికి విడుదల చేయబడిన రెండు లక్షల రూపాయల గ్రాంటును జిల్లాలోని వివిధ పంచాయతీ సమితులలో గ్రామీణ నీటి సరఫరా పథకానికి వినియోగించే నిమిత్తం కేటాయించడానికి జిల్లా పరిషత్ అయిదవ స్థాయీసంఘం ఆమోదించింది.

ఎమ్. వి. రోడ్డునుంచి పయా చినటిగాలగుండా వి. వి. రోడ్డువరకు రోడ్డును శంకరచేయుటకు పునర్వ్యవస్థీకరించబడిన పరిపాలనా విషయక మంజూరు రు. 1.59 లక్షల విషయమై (అసలు అంచనా రు. 1.5లక్షలు మాత్రమే) ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి కూడా స్థాయీసంఘం తీర్మానించింది.

1966-67 సంవత్సరానికి నాణ్యగు డీపెర్ రోడ్లు, రెండు బ్రాకెట్లు నిర్వహణకు 67 వేల రూపాయలను కూడా మంజూరుచేయడం జరిగింది. తిరువూరు పంచాయతీ సమితిలో పనిచేయడానికి నియోగించే నిమిత్తం ఒక సర్వర్ డ్రిల్లింగ్ సెట్‌ను కొనుగోలు చేయడానికి మరి 14 వేల రూపాయలను స్థాయీసంఘం మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ బుణాలలో వినియోగించిన రు. 11,08,200 లను స్థాయీసంఘం ధృవీకరించింది.

రైల్వే సెస్ నిధిక్రింద పనులకుచేసిన రు. 6,56,521 ల మంజూరును సమావేశం ఆమోదించింది. జిల్లాపరిషత్ నిధులక్రింద వర్షధాటు చేయవలసిన రు. 1,48,780 లను, రైల్వేఅమ్మకంనిధులక్రిందకు 2,92,273లను జిల్లా పరిషత్ నిధుల క్రింద వర్షధాటు చేయవలసిన రు. 64వేల మొత్తాన్ని కూడా సమావేశం ఆమోదించింది. పంచదార సెస్ గ్రాంటు క్రింద ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ ప్రాంతంలో రోడ్డు పనుల అంచనాలకు రు. 1,01,001 ల పరిపాలనా సంబంధమైన మంజూరును స్థాయీసంఘం ఆమోదించింది.

పరాహోవట్లం - ఉప్పుపేరు రోడ్డులో వున్న పుల్లవ కాలువపై వంతెన నిర్మాణానికి సంబంధించి రు. 30 వేల మొత్తాన్ని సమావేశం మంజూరు చేసింది.

పంచాయతీ సమితులలో 13 మంచినీటి బావులను పనికూర్చే నిమిత్తం సాంఘిక సంక్షేమ గ్రాంటు క్రింద రు. 26 వేలను మంజూరు చేసింది.

నాణ్యగు, అయిదు స్థాయిసంఘాల సమావేశాలకు కలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ అధ్యక్షత వహించగా, అదనపు స్థాయీసంఘం సమావేశానికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

(1వ పేజీ తరువాయి)

అంచనా వేయవలసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

మితవాదకమ్యూనిస్టుల వైఖరిపై శ్రీ నాగిరెడ్డి విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 20— విరాహార దీక్షను ప్రారంభించే విషయంలో మితవాద కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వడానికి పంచిద్దత వ్యక్తం చేసినప్పటికీ తాచే దుకు అంగీకరించలేదో అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

మితవాద కమ్యూనిస్టులు ఎత్తుగడ లన్నీ ప్రభుత్వానికి అనుకూలంగా ను, ప్రజలకు వ్యతిరేకంగా వుంటాయని. సహాయ కార్యక్రమాలకోసం జరుగుతున్న ఆందోళనకు వారు వెన్నుపోటు పొడచారని శ్రీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

గంజి కేంద్రాలు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని, ప్రతి గ్రామంలోను సహాయ కార్యక్రమాలు చేపట్టబడతాయని, ఎవరైనా కోరినట్టయితే అందుకు ఋణాలు కూడా ఇవ్వబడతాయని వివరిస్తూ ఒక కరపత్రాన్ని మితవాద కమ్యూనిస్టులు అగస్టు 21వ తేదీన విడుదల చేశారని అయన తెలియజేశారు.

కడికి తహశీల్దార్ ఆఫీసు ముందు

వైద్య పరిశోధనాలయ సాంకేతిక సంఘం

కార్యనిర్వాహకవర్గం ఎన్నిక

గుంటూరు, సెప్టెంబరు 20—ఆంధ్రప్రదేశ్ వైద్య పరిశోధనాలయ సాంకేతికసంఘం కార్యనిర్వాహక సభ్యులుగా ఈ కింది వారు ఎన్నికయ్యారు:

అధ్యక్షుడు: శ్రీ ఎల్. రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ వయ్యద్ గౌస్ మొహియుద్దీన్. సాధారణ కార్యదర్శి: శ్రీ ఇ. ఎస్. దేవసహాయం. సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. నజీర్ హుస్సేన్, కోశాధికారి: శ్రీ ఎస్. రాజారావు.

సీలింగ్‌ను సందర్శించగోరిన 630 మంది యువకులకు పాస్‌పోర్టు విస్తరణకు జపాన్ ప్రభుత్వం నిరాకరించినట్టు టోక్యో వార్త

నియత్నాం సమస్య పరిష్కారం కాకపోతే...

ప్రపంచయుద్ధం సంభవించే ప్రమాదం వున్నట్టు విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ హెచ్చరిక

జలంధర్, సెప్టెంబర్ 19— నియత్నాం సమస్య సకాలంలో పరిష్కారం కాకపోతే అది ప్రపంచ యుద్ధంగాను, అణ్వస్త్ర యుద్ధంగాను పరిణమించే ప్రమాదమున్నదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు హెచ్చరించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ గౌరవార్థం ఏర్పాటైన సభలో అయన ప్రసంగిస్తూ సైనిక బలంవల్ల నియత్నాం సమస్య పరిష్కారం కాబోదన్నారు.

ఉత్తర నియత్నాంపై బాంబుల దాడికి తక్షణం స్వస్తి జరగాలని, తమ భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కును నియత్నాం ప్రజలకే విడిచిపెట్టాలని అయన అన్నారు.

బాంబు ప్రేలుడులో గ్రామస్థుని దుర్మరణం

హైదరాబాద్, సెప్టెంబరు 20— మెదక్ జిల్లాలోని ఈశ్వరంతరావుపేటలో కిందటి వారం ఒక నాటుబాంబు ప్రేలుడువల్ల ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు.

తన మొక్కజొన్న చేనులోకి వస్తున్న ఎలుగుబంట్లను వధించడానికి ఆ వ్యక్తి బాంబును తయారుచేస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

సామూహికంగా సత్యాగ్రహం జరపడానికి అతివాద కమ్యూనిస్టులు నిర్ణయించినరోజుకు ఒకరోజు ముందుగా ఈ కరపత్రం ప్రచురింపబడినదని శ్రీ నాగిరెడ్డి వెల్లడించారు.

అయితే అదృష్టవశాత్తు "ప్రభుత్వానికి అనుకూలంగా వున్న తమ కరపత్రాన్ని ప్రజలెవరూ నిజమనుకోలేదని శ్రీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

ఈ ఉద్యమం విషయంలో ప్రజలను మితవాద కమ్యూనిస్టులు మోసంచేస్తున్నారని అయన ఆరోపించారు.

గుంటూరుజిల్లాలో చేనేత పరిశ్రమ దుస్థితి

సహకారసంఘాలవద్ద నిల్వవున్న వస్త్రాల కొనుగోలుకు తొమ్మిది లక్షల అప్పు మంజూరు

స్పెషల్ రిబేట్‌ను చెల్లించేవిషయాన్ని కూడా తాము పరిశీలిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 20— గుంటూరు జిల్లాలో చేనేత సహకారసంఘాల వద్ద మాస్టర్ వీవర్స్‌వద్ద విపరీతంగా వస్త్రాలు నిల్వవున్న కారణంగా వేలాది చేనేత పనివారికి నిరుద్యోగం ఏర్పడిందని, ప్రభుత్వం తగిన సహాయాన్నిచేసి ఈ నిరుద్యోగాన్ని తొలగించాలని ముఖ్యమంత్రిని కలుసుకొన్న ఒక కాయదారవర్గం విజ్ఞప్తిచేసింది.

ఈ కాయదార వర్గంలో శాసనమండలి సభ్యులు శ్రీ అక్కల కోటయ్య, ఆంధ్ర చేనేత సహకార సంఘ కార్యవర్గం సభ్యుడు శ్రీ గుర్రం మల్లయ్య, మరికొందరు ప్రాథమిక సహకారసంఘాలప్రతినిధులువున్నారు.

వారు ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డిని కూడా నిన్న కలుసుకొని ఇదేవిధమైన విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రచేనేత సహకార సంఘానికి 25 లక్షలు అప్పుగాయిచ్చి, ప్రాథమిక సంఘాల వద్దవున్న నిల్వవరకును వెంటనే కొనుగోలుచేయించాలని, 1966 మార్చి వరకు ఇవ్వవలసిన రిబేట్ మొత్తం వెంటనే ఇవ్వాలని, నిల్వవరకు విడుదలయ్యేవరకు ప్రస్తుతం ఇస్తున్న అయిదుశాతం రిబేట్‌కాక రూపాయకు మరొక 10 పైసలు అదనంగా రిబేట్ చెల్లించాలని వారు తమ మెమొరాండంలో సూచించారు.

ఈ రోజున ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ అబ్బాస్, పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, చేనేగ్గల రైలెక్టర్ శ్రీ వి. కె. దర్‌లతో ముఖ్యమంత్రి సమావేశమవుతారని, ఇంతకు పూర్వం విడుదల చేసిన 23 లక్షలు కాక, మరొక అయిదు లక్షల రిబేట్ కలిపి ఈ మొత్తాన్ని వెంటనే సహకార సంఘాలకు అందేటట్టు చేయాలని నిర్ణయించారు.

అంతేకాక చేనేత సహకార సంఘాల వద్ద నిల్వవున్న వస్త్రాలు కొనుగోలుచేయడానికి తొమ్మిది లక్షల అప్పును ఆంధ్ర చేనేత సహకార సంఘానికి తాత్కాలికంగా మంజూరు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

వచ్చే నెలలో మరి కొంత అప్పు, రిబేట్ కూడా అందజేయగలమని అయన చెప్పారు.

స్పెషల్ రిబేట్ ఇస్తే విషయాన్ని కూడా పరిశీలిస్తున్నామని అయన తెలిపారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీనుంచి ప్రతిపక్షాల వాకౌట్

వాయిదా తీర్మానాలకు అనుమతించని కారణంగా

భోపాల్, సెప్టెంబర్ 20 — ఉజ్జయినిలో శనివారం పోలీసులకు, విద్యార్థులకు జరిగిన సంఘర్షణలపై ప్రతిపక్షాలవారు తీర్మానం ప్రతిపాదనకు స్పీకర్ శ్రీ కంజిలాల్ బూబే అనుమతి నిరాకరించినందుకు నిరసనగా మధ్యప్రదేశ్ అసెంబ్లీలోని ప్రతిపక్ష సభ్యులందరూ నేడు వాకౌట్‌చేశారు.

ఉజ్జయిని సంఘటనలపై ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా ప్రకటన చేసిన తర్వాత స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

గత వారంలో ఇందోర్, విదిషాలలో, ఉజ్జయినీ పట్టణాలలో జరిగిన అల్లర్లపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టదలచిన పెక్కు వాయిదా తీర్మానాలకు స్పీకర్ అనుమతినివ్వలేదు.

విద్యార్థులకు ముఖ్యమంత్రి హెచ్చరిక

రాష్ట్రంలో పెక్కు పట్టణాలలో విద్యార్థుల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని, ఈ పద్ధతిని ప్రభుత్వం సహించబోదని ముఖ్యమంత్రి శ్రీ మిశ్రా హెచ్చరించారు.

పట్టణాలలో సంఘటనలకు పోలీసులకు బాధ్యులైన వక్తలపై దృష్టిసారించి పద్ధతి కొనగలమని అయన అన్నారు.

అనంతపురంజిల్లా బుందెలపల్లిలో కొట్లాట

ముగ్గురి మృతి : మరి ఇద్దరికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్20— అనంతపురం జిల్లా బుందెలపల్లి గ్రామంలో గత శుక్రవారంనాడు జరిగిన సంఘర్షణలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి ఇద్దరికి గాయాలు తగిలాయి.

నే దిక్కడకు అందిన అతికార వార్త ప్రకారం 17 మంది వ్యక్తులు ఓబుల్‌రెడ్డిని చంపారని, 17 మందిలో ఇద్దరికి గాయాలు తగిలాయని తెలియవచ్చింది. ఈ వార్త చేరగానే పోలీసులు హుటాహుటిని హత్య జరిగిన ప్రాంతానికి వెళ్ళారు. అయితే వీరు అక్కడికి వెడుతుండగా మరొక సంఘటనజరిగింది. అక్కడ ఒకస్త్రీని కొంతమంది హింసిస్తుండగా చూచి పోలీసులు ఆ మేరకు రక్షించారు. ఆ సంఘటనలో తీవ్రంగా గాయాలు తగిలిన వ్యక్తులను దగ్గరగావున్న ఒక దేవాలయంలోనికి తీసుకొనివెళ్ళి కూర్చోబెట్టి, మొదట హత్య జరిగిన ప్రదేశానికి పోలీసులు వెళ్ళారు.

పోలీసులు లేని సమయంచూచి 13 మంది వ్యక్తులు మారణాయుధాలను చేతపట్టి దేవాలయం లోనికివెళ్లి అక్కడ గాయాలతో నేలపై కుంటున్నవారిపై దాడిచేసి ఇద్దరిని హత్యచేశారు. మరి ముగ్గురిని గాయపరచారు.

అయితే పోలీసులు తిరిగి వచ్చేలోగా హంతకులంతా పరారయ్యారు.

ఆధునిక వ్యవసాయ పరికరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19— వెనుకబడ్డ ప్రదేశాలలో ఆధునిక వ్యవసాయ పరికరాల ఉత్పత్తిని హెచ్చించేందుకు ఒకటి కాకపోతే జపాన్ నుంచి అనేక పరికరాలను దిగుమతి చేసుకొని, వాటి ప్రయోగ ఫలితాల దృష్ట్యా ఇండియాలో వ్యవసాయ పరికరాలను ఉత్పత్తిచేయడం జరుగుతున్నది.

టాంకుబండ్ వద్ద బాలల గ్రంథాలయం

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబరు 20 — జంటనగరాలలో బాలల క్రీడలకోసం మునిసిపల్ కార్పొరేషన్ అనేక పథకాలను చేపట్టింది. నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

టాంకుబండ్ వద్ద బాలల గ్రంథాలయాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కార్పొరేషన్‌కు తగు సహాయం అందజేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

కొత్త మేయరు నగరాన్ని అభివృద్ధి చేయడానికి పథకాలను చేపట్టగలరన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి తన వ్యక్తపరచారు.

మేయర్ శ్రీ అక్బర్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

కమిషనర్ అజిత్‌సింగ్ ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ కార్పొరేషన్ 20 గ్రంథాలయాలను పెలకొల్పిందని అన్నారు. వీటికు 6 లక్షలను కార్పొరేషన్ ఇర్చుపెట్టిందని శ్రీ అజిత్‌సింగ్ అన్నారు. టాంకుబండ్‌కు ప్రక్కనే బాలల పార్కు నిర్మాణం త్వరలో పూర్తవుతుందని అయన తెలియచేశారు. హైదరాబాద్ బోట్ క్లబ్ బాలల స్వర్గంగా మారుస్తామని దానిని కార్పొరేషన్‌కు హస్తగతం చేయమని శ్రీ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు.

భావస్వాతంత్ర్యం ప్రచార ఆవశ్యకత

గుంటూరులో జరిగిన శ్రీ అవుల సంస్మరణసభలో ప్రముఖుల వివరణ

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 20— నుప్రసిద్ధ రచయిత, విమర్శకులు, భావ విప్లవవాది శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి సంస్మరణ సభ మొన్న సాయంత్రం స్థానిక వి. వి. ఆర్. వన్నె క్లబ్‌లో జరిగింది. సభకు అధ్యక్షత వహించిన పుప్రముఖ సాహితీ పోషకులు డాక్టరు కె వేదాచలపావు ప్రసంగిస్తూ శ్రీ గోపాలకృష్ణమూర్తి వివిధ రంగాలలో కృషిచేసి, తెలుగు రేఖలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారని, ఆయనకు జరిగే శాశ్వత స్మారక చిహ్నాల ప్రయత్నంలో తమ సంపూర్ణ సహకారం అందిస్తామని వాగ్దానం చేశారు.

కార్యవర్గ సభ్యులు "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు సభకు ప్రారంభిస్తూ, రూపులో, వాక్కులో జీవకళ కట్టినదే శ్రీ మూర్తి మానవతా దృక్పథం కలదని ఆరంభించి, ఆకర్షించే దన్నారు. మనకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినా, భావస్వాతంత్ర్యం ఇంకా రాలేదు. మానవిక, సాంఘిక విషయాలలో ఇంకా దాస్యవ్రవృత్తులే ఉన్నాయని, అట్టి వంశాక్రమం వున్న హిందూ వర్ణ వ్యవస్థలో పోవలసిన వస్తు విశ్వాసంవుంటే కర్మసిద్ధాంతాన్ని విమర్శించ కలగవలెనని. హీనస్థితికి దీనస్థితికి పూర్వజన్మ కర్మఫలమనడం తప్పు, చెప్పేవాడికి, చేసేవాడికి, వత్యవించేవాడికి ఎక్కడా సంబంధం వుండడంలేదని అంటూ ప్రజాస్వామ్యంలో వర్గవ్యవస్థపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు శ్రీ నార్ల వివరించారు.

జీవస్వామిని వ్యతిరేకించే కొద్దిమంది వక్తలు శ్రీ గోపాలకృష్ణమూర్తి జీవితపు ఏ దశ్యలు చేసినా, ఏ రచన వల్లనా, ఏ ఉపన్యాసం మిషపై సభ్యులు కాలం క్రమేణ ప్రాధాన్యం ఇస్తే వారని, సాధారణంగా ఎంతో వున్నా ప్రస్తుత పరిస్థితులలో అయన హఠాత్తుగా మరణించడం విచారకరమని, రాజకీయ ఉద్యమాన్ని పోషించు కోవడం ప్రజల కర్తవ్యమే కాక విద్యుత్ కర్మయని, జీవిత లక్ష్యాన్ని ప్రోత్సహించడానికి ప్రజలకు కల్పించిన విజ్ఞాన్మైన కృషి ముఖ్యమని శ్రీ నార్ల వెంకటేశ్వరరావు సమర్థించారు.

గుడివాడలో కవిరాజ సాహిత్య విమర్శకులు, సాహిత్య అకాడమీ సభ్యులు అధ్యక్షత వహించిన వేంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, తమ ఉపన్యాసం ప్రారంభించి, శ్రీ మూర్తి జీవితపు విశ్వరూపం అందించి, వ్యక్తి జీవితపోరాటం చేయకపోయినప్పటికి "సోషలిజం", గాంధీయిజం" "నా అభిప్రాయ వర్గాలు" మొదలైన గ్రంథాలు సాహిత్యంలో ఒక మైలురాళ్ళని, సాంఘిక పత్రాన్ని, చేయక విరంతరం కృషిచేసి అయన తన జీవిత సర్వస్వాన్ని అర్పించారని, రాజకీయాలు బాగా శ్రీతు దృక్పథంతోనే ఉండవలెనని అభిప్రాయపడినారని, మనం పోరాటాన్ని కొనసాగిస్తూ తదనుగుణంగానే విద్యార్థులను కూడా సంస్కరించి రూపొందించగల పక్షంగా అమలుపరుచుకోవలెనని పెక్కు సందర్భాలలో అయన చెప్పారని తెలియజేశారు.

స్థానిక హిందూకళాశాల చరిత్రోపన్యాసకులు శ్రీ రత్నప్రోలు హనుమంతరావు మాట్లాడుతూ, అనేకమంది యువకులకు శ్రీ మూర్తి గురువుగా, గుప్తకుబేరుడుగా అని, తాము నమ్మిన దానిని ధైర్యంగా చెప్పగల వ్యక్తి అని, ఆలోచనా శక్తిని రేకెత్తించి హేతుబద్ధ ఉద్యమాన్ని ఆంధ్రలో ప్రారంభించిన మహనీయుడని, సంప్రదాయాలలో ఉద్యమంలో ప్రముఖుడుగా హిందూదాసని ఆభివర్ణించారని, కర్మ సిద్ధాంతం మానవులలో నిర్జీవత్వాన్ని పోగొట్టి, ప్రమాదకరిణాలకు దారి తీస్తుందని అయన హెచ్చరించారు. శ్రీ అవుల అనేక రచనలను ఆదరించి వారి ముద్రించి ప్రచారం చేయవలెనని శ్రీ హనుమంతరావు సూచించారు.

విద్యార్థులు శ్రీ బోడెపూడి వెంకటరావు శ్రీ మూర్తి వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ, అయన రచయితకు అర్థమయిందని సంస్కర్తలకు తపబారు. హృదయం గిరిగీసుకుపోవడం ధర్మమని మధురంగా వక్కాణించడం అయన ప్రత్యేక లక్షణం. అతనిది కావ్యగుణాన్ని విశ్వాసికంగా నిర్ణయించే కవిత్వాన్ని శక్తిగల ఉదార హృదయం, ప్రాచీన సత్య అంతా మంచిది కాదనేవాడు కాదు. పరిణామైన పరిశీలించేవే పాఠాలను అందించాడని ప్రాధాన్యతలను ఉత్సాహ ప్రోత్సాహాన్ని ఇవ్వడం విని ఈనడి రచనే అయ నమంది వన్నారు సరుగం" అని పేర్కొన్నారు.

శ్రీ కొండవీటి వెంకటపతి మాట్లాడుతూ అయన ఒక దేశభక్తుడు, ఒక సంస్థ అని అభివర్ణించారు. శ్రీ మూర్తి పి ఉద్యమాన్ని చేపట్టిన సమర్థవంతంగా, ప్రజాస్వీయంగా నిర్వహించారని శ్రీ జి. నరహరి, ఉత్సాహపైన విమర్శలతో శ్రావ్యంగా ప్రసంగించగల వక్త అని శ్రీ డి. శ్యామసుందర ప్రసాద్, త్రివుర నేని తదుపరి అంతటి వక్త అని శ్రీ ఏ. హనుమయ్య, వ్యక్తిత్వాన్ని సాధించడానికి ఉత్సాహశీల కృషిచేశారని శ్రీ మోదుమూడి జాన్సన్, సత్యాన్వేషి, ఆదర్శవాది అని శ్రీ జి ఎల్ నరసింహారావు ప్రశంసించారని తమ రచనాతాన్ని తెలియజేశారు.

తొలుత "స్వతంత్రవాణి" సంపాదకులు శ్రీ కొల్లా కృష్ణారావు స్వాగతం పలికారు. వి పరిలో శ్రీ దర్శపూడి వీరయ్య కృతజ్ఞతలు శ్రీ బోడెపూడి హనుమంతరావు మాట్లాడుతూ. అనేకమంది యువకులకు శ్రీ మూర్తి గురువని, గుప్తకుబేరుడని, తాము నమ్మిన దానిని ధైర్యంగా చెప్పగల వ్యక్తి అని, ఆలోచనా శక్తిని రేకెత్తించి హేతుబద్ధ ఉద్యమాన్ని ఆంధ్రలో ప్రారంభించిన మహనీయుడని, సంప్రదాయాలలో ఉద్యమంలో ప్రముఖుడుగా హిందూదాసని ఆభివర్ణించారని తమ కృతజ్ఞతలు తెలపవలసినదని పేర్కొన్నారు.

పోలీసుల కటుంబ సంక్షేమానికి దుస్తుల తయారీ కేంద్రం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్లగొండ, సెప్టెంబర్ 20—పోలీసు కుటుంబాల సంక్షేమానికి పోలీసు లైన్స్‌లో ఏర్పాటు చేయబడిన దుస్తుల తయారీ కేంద్రానికి ఆంధ్రప్రదేశ్ పోలీసు కటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీనరసింహయ్యర్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

పోలీసు కటుంబాల సంక్షేమ సంఘానికి అయిదువేల రూపాయలు పోలీసు క్లబ్‌కు నాలుగువేల రూపాయలను నల్లగొండ లయన్స్ క్లబ్‌వారు విన్న శ్రీమతి లక్ష్మీనరసింహయ్యర్‌కు శ్రీ ఏ. కె. కె. నంబియార్, బహూకరించారు.

లయన్స్ గవర్నర్ శ్రీ కె. వి. గోపాలస్వామి ఈ చెక్కులను సమర్పించారు.

వేంపాడు టీచర్లకు సహాయం

తగ్గొప్పుల, సెప్టెంబరు 20— గన్నవరం మండలి వేంపాడు అప్పర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ వి. వి అప్పారావు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా నష్టపోయారు. స్థానిక హెడ్మాస్టర్ శ్రీ ఎస్. వి. ప్రసాద్, శ్రీ ఎస్. నాగభూషణం గన్నవరం, అక్కూరు సెంటర్ల ఉపాధ్యాయులు చొరవ 116 లు, మామిడికొండ, వేంపాడు, దాగంటిపాడు, వెల్లిపాడు, మంతెన ఉపాధ్యాయులు 180 లు వసూలు చేసి అయన కు ఇచ్చారు. శ్రీయుతులు యలమందలి వరసీంహారావు, ఎ. ప్రసాదరావు, పి. వెంకటరత్నం తోడి ఉపాధ్యాయులకి మాత్రమే వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా వేంపాడు ముఖ్యుడు శ్రీ వేంపాటి వెంకటరత్నం అధ్యక్షతన సభ జరిగింది. సర్పంచ్ శ్రీ బొల్లి రామారావు ఉపాధ్యాయుల సహకారాన్ని ప్రశంసించారు. శ్రీ అప్పారావు కృతజ్ఞతలు తెలపవున్నారు.

అక్కూరు పెట్రోల్ బంకుల్ కార్యాలయం ముందు ఆ కార్యాలయం సిబ్బంది ప్రారంభించిన 24 గంటల విరహదీక్ష 18వ తేదీ సాయంత్రంతో ముగిసినట్లు ప్రేరేంద్రం వార్త.

తాలిదండలతో వరి ముగిసినది. అంతకు ముందు శ్రీ కె. వి. రామారావు తమ గృహంలో అహూతులకు తేనీటి విందు జరిగింది.

విజయవాడలో శ్రీ అవుల స్మారక సభలు: 25 వ తేదీన

విజయవాడ సెప్టెంబర్ 20 — ఇక్కడి కవిరాజ సాహితీ సమితి ఆధ్వర్యాన 25 వ తేదీ సాయంత్రం రామమోహన గ్రంథాలయం హాలులో శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి సంస్మరణ సభ జరుగుతుంది.

స్థానిక గాంధీనగరం క్రీయాకల్ప పాఠశాల ఆవరణంలో శ్రీ కవిరాజ మోహన్ అధ్యక్షతన 25 వ తేదీ సాయంత్రం శ్రీ ఎ. జి. కె సంస్మరణ సభ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ ఎ. గోవిందరాజులు తెలియజేశారు.

పెదపులిపర్రు

దేవల్లె, సెప్టెంబరు 20— ప్రముఖ హేతువాది శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి మృతికి పెదపులిపర్రులోని పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రధానోపాధ్యాయుడు శ్రీ గిడ్డి విరరామయ్య అధ్యక్షతన సంతాప సభ జరిగినది. పెక్కుమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ ఎ. జి. కె కి స్మృత్యంజలి ఘటించారు.

పెదవాగు వరద బాధితులకు సహాయం

జిల్లా కలెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంచిర్యాల, సెప్టెంబర్ 20 — అదిలాబాదు జిల్లా పిర్యూర్ తాలూకాలో ఈ నెల మొదటి వారంలో వచ్చిన పెదవాగువల్ల మునిగిపోయిన 39 గ్రామాల ప్రజలకు ప్రతి కటుంబానికి రు. 30 వరకు ఆర్థికసహాయం ఇవ్వడం కావలసిన కలప ఇస్తున్నట్టు జిల్లా కలెక్టరు శ్రీ కె. రంగారావు 18వ తేదీన ఇక్కడ తెలిపారు.

ఈ వరదవల్ల నాలుగు వేల ఎకరాల పంట పూర్తిగా మునిగిపోయినట్టు, పూర్తి నష్టపరిహారం ఇవ్వవలసినట్టు ప్రస్తుతం వరద బాధితులకు ప్రత్యేకంగా వంద క్వింటాళ్ల బియ్యం, అయిదువందల క్వింటాళ్ల జొన్నలు ఇస్తున్నట్టు వైద్య సౌకర్యాలు ఏర్పాటుకు డాక్టర్లను పంపినట్టుకూడా అయన తెలియజేశారు.

పెదవాగుకింద ఎల్లప్పుడు వరదలకు గురి అయ్యే గ్రామాలను పేరేడుపల్లి ప్రాంతాలలో పునరావాసం ఏర్పాటుకు ప్రభుత్వం భూమి సేకరణకు జిల్లా అదివాసీ సోషల్ వెల్‌ఫేర్ ఆఫీసరును నెలరోజులపాటు నియమించారని, ఈ ఆఫీసరు సమీప రెవిన్యూ అధికారులతో సంప్రతించి తమ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కలెక్టరు చెప్పారు.

వరదలో కొట్టుకొనిపోతున్న ముగ్గురు పిల్లలను తీరర్లు, హోంగార్డులు, విద్యార్థులు రక్షించినట్లు శ్రీ కె. రంగారావు వెల్లడించి, వారిని అభినందించారు. జిల్లా పోలీసు అధికారి శ్రీ తల్లారాజు, జిల్లా ఉన్నతాధికారులతో కలసి కలెక్టరు వరద ప్రాంతాలలో నాలుగు రోజులపాటు పర్యటించారు.

మంచిర్యాల హౌసింగ్ సొసైటీ

మంచిర్యాల, సెప్టెంబర్ 20— ఇటీవల మంచిర్యాల కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి సర్వసభ్యసమావేశం ఇంచార్జ్ అసిస్టెంట్ శ్రీ మహమూదలి అధ్యక్షతన జరిగింది. రామన్న రెండు సంవత్సరాలకు ఎన్నికలు జరిగాయి. ఈ కింద వారు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

అధ్యక్షులు : శ్రీ జి. వి. సీతారామరావు
ఉపాధ్యక్షులు : శ్రీ ఎస్. ఎల్. కాంతం,
కార్యదర్శి : శ్రీ ఎం. నరసయ్య, సంయుక్త కార్యదర్శి : శ్రీ ఎం. నారాయణ, సభ్యులు శ్రీయుతులు కె. వి. రామణయ్య, వి. రత్తయ్య, కె. కిష్టయ్య, రామేశ్వర్‌లాల్

భువనగిరిలో పెట్రోల్ రిక్రియేషన్ క్లబ్బు ఎన్నికలు

భువనగిరి, సెప్టెంబరు 20 — ఇక్కడి పెట్రోల్ రిక్రియేషన్ క్లబ్బుకు అధ్యక్షులుగా శ్రీ జి. శ్రీశైలం, కార్యదర్శిగా శ్రీ వి. జయరావ్, కోశాధికారిగా షేక్ దాంద్ పాషా నూతనంగా ఎన్నికయారు.

భువనగిరి పెట్రోల్ ఇంజనీరింగు ఎంప్లాయీస్ సంఘానికి నూతన సంవత్సరం ఎన్నికలు మొన్న జరిగాయి. ఈ కింద వారు కార్యవర్గానికి ఎన్నుకోబడినారు: అధ్యక్షులు: శ్రీ కె. ఎస్. ఆర్. కృష్ణ, ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి: శ్రీ డి. శ్రీ, సందర్, ఆడిటర్: శ్రీ జయదేవ్.

విజయవాడలో లారీస్టాండు ఏర్పాటుచేయవందుకు విరసంగా జరిపిన ఊరేగింపు

విజయవాడలో లారీస్టాండ్ అవశ్యకత

జిల్లా కలక్టర్‌కు కృష్ణాజిల్లా లారీ యజమానుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 20 — లారీ రవాణాలో విజయవాడ ప్రముఖస్థానాన్ని సమస్తోందని, కృష్ణా జిల్లాలో 1400 లారీలు కలవని అంచనా ఉన్నదని విజయవాడ నగరంలో 700 లారీలు కలవని, ఎగుమతి దిగుమతి సౌకర్యాలదృష్ట్యా పట్టణంలో ఒక లారీస్టాండు ఏర్పాటుచేయాలని కృష్ణాజిల్లా లారీఓనర్లు నేడు ఇక్కడ కృష్ణాజిల్లా కలక్టరుకు ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

సుమారు వంద లారీలు. నేడు ఉదయం కాళేశ్వరరావు మార్కెట్ వద్ద నుంచి ఊరేగింపుగా గాంధీనగరంమీదుగా గవర్నర్ పేట సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ ప్రాంగణం చేరినవి చేరుకున్నాయి.

కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం కార్యదర్శి పి. శేషయ్య, శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు తదితరులు జిల్లా కలెక్టర్ శ్రీ జయరాజ్ పి. జాన్‌సన్‌కు ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

విజయవాడ ప్రముఖ కూడలి ప్రదేశమని— అనదినం వెయ్యిలారీలు మ్యూల్ పరిహద్దులోని వయనిందడం, ఎగుమతి దిగుమతులు చేయడం జరుగుతోందని అట్టి పరిస్థితులలో మ్యూసాలిటీ ఒక లారీస్టాండును ఏర్పరచకపోవడం కోరదగినదని అనేక పత్రాలలో పేర్కొన్నారు.

లారీస్టాండ్ లేకపోవడం వల్ల లారీలన్ని రోడ్లలో విచ్చలవిడిగా నిల్చోవలసిస్తోందని కూడా పేర్కొన్నారు.

గవర్నర్‌పేటలో బందరుకాల్వ ప్రక్కన గోపాలకృష్ణయ్య రోడ్‌లో ఆనకోటప్పన్న ప్రాంతాలు లారీ స్టాండుగుగాను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఆ స్థలంలోవున్న ఆక్రమణదార్లను వెంటనే తొలగించవలసినదిగా మ్యూనిసిపల్ కార్పొరేషన్ కార్యదర్శిని కోరిన, ఇంతవరకు అయన ఆ కార్యక్రమాన్ని చేపట్టవందుకు తమ అసంతృప్తిని వెల్లడించారు.

పేరులో లారీలు నిండడ వల్ల పోలీసు అధికారి ఒత్తిడికి తాము ప్రయత్నం అనేక ఇబ్బందులు లోను కావలసివస్తోందని, కాని వెంటనే పనివద్దకలపై లారీ స్టాండ్ నిర్మాణానికి మ్యూనిసిపాలిటీ చర్యలు తీసుకునే ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఈ వినతి పత్రం సమర్పించు వైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్‌కు కూడా అందజేశారు.

జిల్లాకలెక్టర్ శ్రీ జాన్‌సన్ వినతి పత్రానికి సమాధానమిస్తూ, స్థానిక విషయం ఆలోచిస్తామని, మ్యూనిసిపల్ అధికారులతో చర్చించి ఒక నిర్ణయం చేయగలమని అన్నారు.

విజయవాడ సిటీ కన్వీనర్సు లేబర్ యూనియన్ సమావేశం

విజయవాడ, సెప్టెంబరు 20— విజయవాడ సిటీ కన్వీనర్సు లేబర్ యూనియన్ సమావేశం శ్రీ రాచపల్లి సత్యబాబు అధ్యక్షతన జరిగింది. కేంద్ర సిటీ వాడడం మంత్రి డాక్టర్ కె యల్. రావుకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

వినతి పత్రంలోని సమస్యను తమ పరిశీలించగలమని గగిన హామీయం చేయుటకు ప్రయత్నించగలమని మంత్రి డాక్టర్ కె. యల్. రావు అన్నారు.

కొరగంజి సూర్యనారాయణ మృతికి సానుభూతి

విజయవాడ, సెప్టెంబరు 20—విజయవాడ జిల్లా కార్మికసంఘ వర్తకుల సమావేశం శ్రీ పోలవ చిన్న అధ్యక్షతన సమావేశమై కార్యవర్గ సభ్యులు శ్రీ కొరగంజి సూర్యనారాయణ మృతికి తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించారు.

పల్లెలు బస్తీలు

లింగంపల్లి : ఈ నెల 22 వ తారీఖు నుండి ఏకాశ్వరం పండాయతి పరిధి ఏకాశ్వరం పైడి వల్లమ్మ వీధిలో యువజన సంఘం ఆధ్వర్యాన "పైడి వల్లమ్మ" జాతర 15 వ తేదీన జరిగినది.

సిద్దిపేట : ఇక్కడి ప్రభుత్వం కళాశాల విద్యార్థి సంఘం ప్రారంభోత్సవం శ్రీ వి. కె. రావు అధ్యక్షతన జరిగినది. విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ స్వాగతం పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. సత్యనారాయణ వివేకాన్ని సమర్పించారు. శ్రీ ఎస్. పద్మనాభన్ ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వి. దయానంద్ విద్యార్థి సంఘం బిల్లును సమర్పించారు. సహాయ కార్యదర్శి శ్రీ జి. సురేందర్ రెడ్డి వందన సమర్పణం చేశారు.

మంగళగిరి: స్థానిక ఆర్ట్ సెంటర్‌లో శ్రీ బట్టు హరిబాబు చిత్రించిన రవీంద్రనాథ టాగోర్ సెమింటింగ్సు పట్టణ ప్రముఖుడు శ్రీ పువ్వాడ కోటేశ్వర రావు అ భ్యర్థించారు. శ్రీ దాసర్ల సీతారామయ్య వందన సమర్పణం చేశారు.

గుడివాడ : ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ బోర్డు కోయూరు ఉత్పత్తి కేంద్రం కేంద్రసంచాలకులు శ్రీ కె. ఆర్. నాగమల్లయ్య అంబటి తదితరులు సభ్యులు వారు. శ్రీ సి. నిహెచ్. వి. సుబ్బారావు ప్రజలు బింగి పెట్టుకు కర్చగారు. సభలో గుడివాడ గ్రూపు పీరియా అగ్రనైజరు శ్రీ కె. రామాంపు, అంబటి పీరియా అగ్రనైజరు శ్రీ ఎస్. రామారావు, పీరర్ ఎస్ సెక్రటరీ శ్రీ పువ్వాడి ప్రసాదరావు ప్రసంగించారు. కేంద్ర మానేజరు శ్రీ వి. రత్నాస్వామి వందన సమర్పణం చేశారు.

నందిగామ : స్థానిక రోటరీ క్లబ్బు కార్యాలయంలో శ్రీ నిహెచ్. కె వి రావు ప్రసంగిస్తూ పారిశ్రామిక వాటికలల్లో యజమానులు మంచి లాభాలను పొందుతున్నారని, ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రంలో లక్ష రూపాయలు పెట్టుబడులతో పరిశ్రమలను నెలకొల్పడం అత్యావశ్యకమని పలువురు చర్చించారు.

తణుకు : ఇక్కడి రోటరీ క్లబ్బు సమావేశం మొన్న జరిగినది. ప్రెసిడెంట్ శ్రీ వి. వి. రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ యర్రమిల్లి పరమేశ్వరావు "ఆత్మశాంతి కోసం సత్యసూత్రాలు" అనే అంశంగురించి ఉపన్యసించారు. పి లిబెర్టీ ప్రిన్సిపాల్ శ్రీ మోహనరావ్ అభినందన పత్రం కార్యదర్శి శ్రీ కె పాపారావు ఉపన్యాసకులకి కృతజ్ఞతలు తెలిపారు.

చిరునోములు : అక్కంపేట జిల్లా పరిషత్తు హైస్కూల్ శ్రీ జంగం కొండలరావు మొన్న ఇక్కడి పాఠశాలలో ఎనిమిదవ తరగతి ప్రారంభోత్సవం చేశారు. పరిషత్ సమితి అధ్యక్షులు శ్రీ వి. ప్రభాకరరెడ్డి సభాధ్యక్షత వహించారు. సభలో శ్రీ కాశీమూర్తి వెంకయ్య స్వాగతం పలికారు. శ్రీ కాశీమూర్తి అప్పలనాయుడు ధర్మకర్తల పక్షాన సన్మానించారు. కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ కటకంశెట్టి కాశయ్య సభను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్యవరపు దరరావు, పరోపకారి కాశీమూర్తి శ్రీ పాతబూరు సుబ్రహ్మణ్యం పేరెంట్సు కమిటి తదితరులు శ్రీ కాశీమూర్తి నారాయణ వందన సమర్పణం చేశారు. శ్రీ బోడెపూడి వెంకయ్య ఆధ్వర్యంలో అల్పాహార విందు చేశారు.

రాజమండ్రి : ఈ కింద వారితో కూడిన కమిటీ గోదావరి యువజన కాంగ్రెసు తరపున ప్రకటించారు: కన్వీనర్: శ్రీయుతులు సత్యనారాయణమూర్తి జాయింట్ కన్వీనర్: శ్రీ పిరికి అప్పారావు, శ్రీ చింతల సత్యనారాయణ, యూత్ సెక్రటరీ కన్వీనర్: శ్రీ బత్తుల బాగేశ్వరం, లైబ్రరీ ఆర్గనైజర్: శ్రీ బత్తుల చిన్నసుబ్రహ్మణ్యం, సభ్యులు: శ్రీయుతులు గుర్రం వెంకటేశ్వర్లు, వాసిశెట్టి వెంకట్రావు, పాలపు రామయ్య, ముమ్మిడివరపు చంద్రరావు, వనుమూరి వీరభద్రం. మేడా కృష్ణ, గుండి రత్నరావు, నాగుబోయిన సోమశేఖర్.

నూజివీడు : ఇక్కడి ధర్మ అప్పారావు కళాశాల విద్యార్థుల యూనియన్ సెప్టెంబర్ 15 వ తేదీ పాయంత్రం కళాశాల ఆడిటోరియంలో బందరు నేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ ఎస్. త్యాగరాజు ప్రారంభోత్సవం చేశారు. పరిషత్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ, పెద్దిరాజు మాదవాచార్యులు అధ్యక్షత వహించారు. కళాశాల విద్యార్థులు సంగీతం వినిపించారు. విద్యార్థి వి. బంకట్ వందన సమర్పణం చేశారు.

అర్కివీడు : ఇక్కడగల బందరు అర్కివర్ మర్చంట్ చేంబర్సు సమ్మద్ కాశీ మహాక్లబ్ కొత్తగదిలో మొన్న రాత్రి కోడకొల్లుకు చెందిన మాగాపు నాగప్పకొల్పరియాయ కొమరోవిపోతుండగా ఆ వీధి పబ్లిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ ప్రకాశం, ఎస్సై టి ఇన్‌స్పెక్టర్ శ్రీ పై. అప్పారావు తరిమేసిన రిమాండ్‌లో వుంచారు. శేష కార్యాపురో క్షమాపణ.

గోవధ నిషేధపు బిల్లు

ప్రవేశపెట్టరాదని విజయవాడ సభలో తీర్మానం

విజయవాడ, సెప్టెంబర్ 21— విజయవాడ, బందరు అన్ చేరిల్ అధ్యాపకుల అసోసియేషన్ సమితి సమావేశం శుక్రవారంనాడు జరిగింది.

గోవధ నిషేధపు బిల్లును పెట్టాలని కొందరు చేస్తున్న ప్రయత్నాలను గురించి చర్చించారు.

పెద్దిరాజ్ స్ట్రీట్‌లో ఒక వర్తకుడి చెంత ఉన్నదైన ప్రభుత్వం దర్శ తీసుకోవడం మంచిది కాదని అంటూని, కలాంలో గొడ్డు మాంసం తినటానికి, వాటిదగ్గిన పాడ నిషేధంగా తయారుచేస్తారని. అదివారి తికి దైవ్రకగలగలనే దృష్ట్యా గోవధ నిషేధపు బిల్లును ప్రవేశపెట్టరాదని తీర్మానించారు.

శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చారు.

హాజరైన కైస్తవులను పెద్దలందరి తరపున విస్తుపుంటం తగ్గి చివరుకు విడవని కలుపుతూ, కైస్తవులకు దా తక్కిన వెనుకబడిన తరగతులకు ఇస్తున్న సౌకర్యాలు కలుగచేయాలని కోరారు.

నాదెళ్ల సమితి అధ్యక్షుని ఎన్నిక

కోర్టు స్టే ఉత్తర్వు

గుంటూరు, సెప్టెంబరు 20—గుంటూరు జిల్లా నాదెళ్ళ సమితి అధ్యక్షుడి శ్రీ హనుమంతరావు రాజీనామా చేసిన పరిణామంగా ఏర్పడిన ఖాళీ మొన్న 14 వ తేదీన ఎన్నిక జరగవలసివున్నది.

అయితే కోర్టు స్టే ఇచ్చినందున ఎన్నిక వాయిదాపడినది.

ఈ విషయం తెలియక సమితి అధ్యక్షుడు ఎన్నికలో పాల్గొనడానికి నిదేళ్ళ వచ్చిన సమితి సభ్యులకు ఆ రోజు ఎవరూ బాధ్యత గలవారుగాని, అధికారులుగాని తెలియజేయలేదు.

సమితి అధ్యక్షుని ఎన్నిక నిర్వహణకు రాకపోవడం జరిగింది.

శ్రీ కె. వెంకటరెడ్డి లోగడ ఈ సమితికి అధ్యక్షులుగా వున్నారు. ముఖ్యమంత్రి వర్గం వారికి ఆ ప్రతిష్ఠ పట్టారికి పోటు పడ్డం రాగిన అవకాశాలన్నీ చేజారుతున్నాయి.

గుంటూరులో మాదిరాజు నారాయణరావు మృతి

గుంటూరు, సెప్టెంబర్ 20— స్థానిక ప్రముఖ వర్తకులు శ్రీ మాదిరాజు నారాయణరావు మొన్న రాత్రి మృతి చెందారు. అయిన వయస్సు 80 సంవత్సరాలు. శ్రీ నారాయణరావుకు నలుగురు కుమార్తెలు వున్నారు.

శ్రీ మాదిరాజు నారాయణరావు మృతి పట్ల సంతాప సూచకంగా విన్న అరండల్‌పేట, బ్రాడీపేట పెట్రోల్‌లోని కిరాణా దుకాణాలన్నింటిని మూసివేశారు.

నాదెళ్ల పారిశ్రామికులు

చేనేత పారిశ్రామికుల నిరాహార దీక్ష

మంగళగిరిలో ప్రారంభం

మంగళగిరి, సెప్టెంబర్ 20—చేనేత పారిశ్రామికులు. వారి సహకార సంఘం మొత్తం 32 మంది ఇక్కడి తాలూకా ఆఫీసు ముందు నేటి ఉదయం నుంచి నిరాహార దీక్షను ప్రారంభించారు. శ్రీ దాసర్ల రామస్వామి, శ్రీ కంచర్ల కామయ్య వారికి సంఘీభావం పలికారు.

నిత్యజీవితావసర వస్త్రాలు అధిక ధరలకు అరికట్టలేకపోవడం, చేనేత వస్త్రాలు విక్రయించడం నష్టపోతుంటే కొనుగోలు చేయలేకపోవడం, సొసైటీలకు ఇవ్వవలసిన బిల్లులను వెంటనే చెల్లించడం వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. రంగులు, రసాయనాల ధరలను తగ్గించాలని మొదలైన కొన్నింటిని ప్రభుత్వానికి అందచేయడం ప్రభుత్వానికి తెలియజేయడం జరిగినది.

ఔత్సాహిక నటుల సమస్యలు

బందరు గోష్ఠిలో చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 20— స్థానిక దిండిగుంటపేట లో వసయూ నాట్యమండలి ఆధ్వర్యాన మొన్న "నటగోష్ఠి" జరిగింది. సభకు ప్రముఖ వృద్ధ నటులు శ్రీ కట్టా శర్వయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎల వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

శ్రీ అడిదాము పేర్నేశ్వరరావు ప్రసంగిస్తూ ఆధునిక యుగంలో నాటక రంగ సమస్యలు పోకడలకు అనుగుణంగా మారవలసివున్నాయని, ప్రముఖ దర్శకులు శ్రీ జగన్మోహన గణేశ్వరరావు ఉపన్యసిస్తూ ప్రాచీన కాలంనుంచి నేటివరకు కళలలోచిన అభివృద్ధిని వివరించారు. నాటకరంగ యిత్రదర్శక ప్రముఖుడు శ్రీ పి. ఎస్. నారాయణ మాట్లాడుతూ సమాజానికి మందేలిచ్చే ఇతివృత్తాలు అవసరమన్నారు.

శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు నాటకరంగంలో పొట్టాపాట్లపడుతున్న ఎడుగొప్పలు మొన్న ఏ విధ సమస్యలను వివరించి నటుల, నాటక సమాజాలమధ్య సమన్వయ భావాలు అత్యంత అవసరమన్నారు. గోష్ఠిలో శ్రీయుతులు కట్టా కనగుణరావు, వి. వెంకటేశ్వరరావు. అంపాటి బాబ్రనరావు ప్రసంగించారు.

శ్రీయుతులు మెట్టపర్తి బాబు, కొండలరావు కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ ఎం. పణ్ణుబరావు వందన సమర్పణం కావించారు.

"పైడాపూరాబాద్ జిల్లా ఆహార పరిస్థితి సంతృప్తికరం"

కలెక్టర్ వివరణ

నిజామాబాద్, సెప్టెంబర్ 20 — నిజామాబాద్ జిల్లా ఆహార పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని కలెక్టర్ శ్రీ ఎం. ఎస్. వీరరాఘ

అస్సాంలో శాంతి భద్రత - పరిరక్షణ

అసెంబ్లీ రహస్యసమావేశంలో వివిధ రాజకీయ పార్టీలమధ్య అంగీకారం

ప్రజల, పోలీసులమధ్య సంబంధాలు మెరుగుపరచడానికి సూచనలు

షిల్లాంగ్, సెప్టెంబరు 20—

అస్సాం రాష్ట్రంలో ఇటీవల శాంతి భద్రతకు ప్రమాదం వాటిల్లే పరిణామాలు సంభవించినదృష్ట్యా ఈ సరిహద్దు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని పరిరక్షించే విధంగా వ్యవహరించవలసిందిగా అస్సాం శాసనసభ ప్రజలకు నిన్న ఒకవిజ్ఞప్తి చేసింది.

14 వ శేదీన జరిగిన అసెంబ్లీ రహస్య సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అత్యావశ్యకమైన ప్రశాంతతను ఈ సరిహద్దు రాష్ట్రంలో కాపాడాలనే విషయాన్ని అంగీకరించారు.

అసెంబ్లీ నిన్న విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో స్పీకర్ శ్రీ ఎం. ఎం. బాదరి ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చలిహా, ప్రతిపక్షనేత తరుపున శ్రీ ఎన్. డి. డి. బిశోర్ రాయ్ సంతకాలుచేశారు.

ప్రజలవద్ద పోలీసుల దృక్పథంలో మార్పు తీసుకురావాలని కూడా ఈ రహస్య సమావేశంలో అంగీకరించారు. ఇందుకుతగిన విధంగా పోలీసు కార్యకలాపాల నిర్వహణను మార్చాలని, పోలీసులకు కూడ శాంతి భద్రతల పరిరక్షణలో కనిపస్థాయిలో ఇలాన్ని ఉపయోగించడానికి శిక్షణ ఇవ్వాలని ఈ సమావేశం భావించింది. శాంతి భద్రతలు కాపాడే బాధ్యత ప్రజలు తమ సహకారాలను అందించాలి. ప్రజాస్వామిక పద్ధతులలో తెలిపే నిరసనలు ఉచితమైన రీతులలో ఉండాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చలిహా మాట్లాడుతూ సమావేశపు తీర్మానం పెలిబుచ్చుతూ ప్రజలు, పోలీసులమధ్య సమన్వయాన్ని సంబంధాలను మెరుగుపరచడానికి ఇకపై ప్రజాప్రతినిధులు కలసుకొని వ్యవహరిస్తారు, వ్యవస్థగాను సంప్రతి పుచ్చుకోవాలని అన్నారు.

హైకోర్టుచే శ్రీ సంజీవయ్య ఎలిక్షన్‌ల త్రోసివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 20— కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య దాఖలుచేసిన రెండు రిట్ పిటిషన్‌లను శుక్రవారం త్రోసివేస్తూ నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది.

తరపై దాఖలు చేసిన ఎలెక్షన్ పిటిషన్‌ను ట్రిబ్యునల్ విచారణ జరపడాన్ని నిషేధించాలని, ఎన్నిక వివాదాన్ని ఉపసంహరించుకొని, తాను కేంద్రమంత్రిగా విధి నిమిత్తై కారణంగా అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేయగా ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి ఉపఎన్నిక జరిపించవలసిందిగా ఎలెక్షన్ కమిషన్‌ను ఆదేశించాలని శ్రీ సంజీవయ్య తన పిటిషన్‌లో కోరారు.

శ్రీ సంజీవయ్య 1962 జనరల్ ఎన్నికలలో పోరుమామిళ్ల నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికైనారు. కొన్ని అవినీతి పద్ధతులను అరికట్టించిన కారణంగా అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న శ్రీ సంజీవయ్య ఎన్నిక చెల్లనేరదని పరాజితుడైన ప్రత్యర్థి శ్రీ రంగారత్నం ఎలెక్షన్ పిటిషన్ దాఖలుచేశారు. తాను ఎన్నికైనట్టు ప్రకటించాలని కూడా అయన కోరారు.

శ్రీ సంజీవయ్య తన మొదటి రిట్ పిటిషన్‌లో ఎన్నికల ట్రిబ్యునల్ అధికారం లేకుండా చేయబడినట్టున్నదని, తన రాజీనామాను పేర్కొనక ఖాళీ భర్తీ చేయడానికి ఉపఎన్నిక జరపడం అవసరమని వాదించారు.

ఎలెక్షన్ పిటిషన్‌తో పాటు దాఖలు చేసిన అభిసరిటీకు సమాధానాన్ని అందచేయడానికి తమకు ట్రిబ్యునల్ అనుమతి నివ్వలేదని కూడా శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

న్యాయమూర్తులు శ్రీ జనారెడ్డి, శ్రీ వరదాచారి తీర్పునిస్తూ రిట్ పిటిషన్‌పై తన అభిప్రాయాన్ని తెల్పుతూ, అది విస్తారమైనదని, ఇదే పార్టీ ఇదే కారణాలపై దాఖలుచేసిన ఒక రిట్ పిటిషన్‌ను త్రోసివేసినప్పుడు దాని తర్వాత మూడు నాలుగో ఈ కొత్త పిటిషన్ దాఖలు చేయడం సమంజసమా అని ప్రశ్నించారు.

అదికాకుండా ఎన్నికల పిటిషన్ విచారణలో కలుగుతున్న విషయాన్ని అది అలక్ష్యం చేస్తున్నది.

"ఈ ఎలెక్షన్ పిటిషన్ విచారణ ఇంతకు మండకాలం సాగడం అత్యంత కోదగినదియం. దాదాపుగా ఈ పిటిషన్ ట్రిబ్యునల్ ముందు వున్నప్పటికీ ఒక్క సాక్షి కూడా విచారణ జరపలేదు. పెక్కు జాప్యతలు లేవదీస్తూ ఒకదాని తర్వాత ఒకటిగా అనేకమైన మధ్యంతరపు అర్జీలను పిటిషనరు (శ్రీ సంజీవయ్య) దాఖలు చేసినందువల్ల కోర్టు విచారణ సాగించలేకపోయింది. వాటిని ట్రిబ్యునల్ ఎప్పుడు త్రోసివేస్తే అప్పుడు ఒక దాని తర్వాత మరొకటిగా అయన హైకోర్టులో రిట్ పిటిషన్‌లను దాఖలుచేశారు.

"ఈ ప్రతిష్ఠ భవన కాస్త్రులెవరో కర్ణయిందడానికి యత్నించడం విచ్ఛిత్తియోజనం అన్నట్టు అన్ని రిట్ పిటిషన్‌లు పరిమితమైనవి కాక ఇక ఎలెక్షన్ పిటిషన్ విచారణ దశ దశ పూర్తిగా కృత్రిమంగా, అమితవేగంగా కొనసాగగలదని మేము ఆశిస్తున్నాము."

47 వేల యిజారాకి విశాఖ మునిసిపాలిటీ అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబర్ 20— విశాఖపట్నం మునిసిపాలిటీ 1966 - 67 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వంనుంచి 47 వేల రూపాయల మేరకు అప్పు కోరింది.

న్యూయేజ్ పార్కుగుండా 60 రోడ్లు నిర్మించడానికి, సుబ్బలక్ష్మి నగర్‌లో పార్కు చేయడానికి ఈ సొమ్మును వినియోగించదలచినట్లు మునిసిపాలిటీ తెలియజేసింది.

రాష్ట్రంలో వరిపంట సాగ బడి తగ్గుదల

వర్షాభావ పరిస్థితులు కారణమని వెల్లడి

(" ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20 - 1965-66 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటను 70, 01 600 ఎకరాలలో సాగుబడి చేసినట్టు అంచనాల వల్ల తెలుస్తున్నది. అయితే గత సంవత్సరం రాష్ట్రంలో 55, 50 000 ఎకరాలలో వరిసాగుబడి చేసినట్టు తెలుస్తున్నది. అందువల్ల విరుదికన్నా ఈ సంవత్సరం వరిసాగుబడిలో 18 శాతం తగ్గుదల కన్పిస్తున్నది.

ఖరీఫ్, రబీసీజన్లలో సాగుబడిని కూడ కలిపి అంచనా వేయగా పై విషయం వెల్లడైనది. పత్రికలుగా వర్షాలు లేకపోవడం, రాష్ట్రంలో పెక్కు ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితులేర్పడడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది.

రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం కడప, కర్నూలు, జిల్లాలలో వరి సాగుబడిలో భారీ తగ్గుదల కనిపించింది. తెలంగాణా ప్రాంతంలోకూడా వర్షాభావంవల్ల వరి సాగు బాగా తగ్గింది.

రిజర్వాయర్లలోను, తదితర నీటి వనరులలోను నీరు లేకపోవడంవల్ల రాబోయే పంట సాగుబడి పెద్ద ఎత్తున తగ్గింది.

జొన్నపైర్లు పండించే ప్రాంతం తగ్గుదల

1965-66 లో మొత్తం రాష్ట్రంలో 11 శాతం మేరకు

హైదరాబాద్, సెప్టెంబర్ 20 — ఆంధ్రప్రదేశ్‌లో 1965 - 66 వ సంవత్సరంలో జొన్న పైర్లు పండించిన ప్రాంతం 54,33,300 ఎకరాలని అంచనా వేశారు అంతకుక్రితం సీజనులో ఆ పైర్లకింద సాగుచేసిన భూమి 61,64,200 ఎకరాలు. అంటే జొన్న పండించే ప్రాంతం 11శాతం తగ్గిందన్నమాట.

అనంతపురం, నెల్లూరు, మహబూబ్‌నగర్ జిల్లాలో తప్ప మిగిలిన అన్ని జిల్లాలలో జొన్న పైరు ప్రాంతం తగ్గింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమే ఇందుకు కారణమని భావిస్తున్నారు.

ఆ మూడుజిల్లాలలో మాత్రం వర్షాలు బాగా కురవడంవల్ల పొడి ప్రాంతంలో జొన్నపైరు వేయగలిగారు. కాని, అనంతపురం జిల్లాలో వర్షాభావంవల్ల పంటలు దెబ్బతిన్నాయి.

రాష్ట్రంలో 1965-66వ సంవత్సరంలో గోధుమ పండిన ప్రాంతం 33,300 ఎకరాలు.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీల పురోగతి

హైదరాబాద్, సెప్టెంబర్ 20— ఆంధ్రప్రదేశ్‌లో కడపట అగస్టు మాసంలో నాల్గు కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి, అందులో ఎలెక్ట్రో అప్లికల్స్ లిమిటెడ్ అను పబ్లిక్ కంపెనీ ఒకటి, దీని పెట్టుబడి 1కోటి రూపాయలు.

మిగిలిన మూడు ప్రయివేట్ కంపెనీలు. వాటి మొత్తం పెట్టుబడి 17 లక్షలు.

ఒక ప్రయివేట్ కంపెనీ రద్దుఅయింది మరొక ప్రయివేట్ కంపెనీ రిజిస్టర్ నుంచి కొట్టి వేయబడింది.

ఆనెలలోనే మూడు కంపెనీలపై ముగ్గురు ఆఫీసర్లపై అక్రమ వర్తనకు నాల్గు కేసులు మోపబడ్డాయి. ఒక కంపెనీపైన, దాని ఆఫీసర్ల మైన దాఖలుఅయిన రెండు కేసులు కోర్టువే పరిష్కృతమైనాయి. ఈ కేసులలో విధించిన జరిమానాల మొత్తం 360 రూపాయలు.

యువజన కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 20— ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ సమావేశం 27వ తేదీ సాయంత్రం మూడు గంటలకు గాంధీభవన్‌లో జరుగుతుంది. భారత యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ వారాయణ్‌దత్ తివారీజీ పత్రుల సమక్షంలో ప్రసంగిస్తారని కన్వీనర్ శ్రీ పి. గోవర్ధనరెడ్డి నేడు ప్రకటించారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, సెప్టెంబరు 20— మహిళా సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి సెప్టెంబరు 21 వ తేదీన మద్రాసు వెడతారు. మరునాడు అమె ఎర్నాకులం వెడతుంటారు. అమె అక్టోబర్ ఒకటవ తేదీన తిరిగి హైదరాబాద్ వస్తారు.

* * *

గవర్నర్ శ్రీ పట్టం భావనిల్లె తిరువనంతపురం ప్రయాణం రద్దు అయింది.

* * *

కేంద్రప్రభుత్వం ఇనుము ఉక్కు శాఖ మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ సెప్టెంబర్ 21వ తేదీన ఢిల్లీనుంచి హైదరాబాద్ వస్తారు అదే రోజున బెంగుళూరు వెడతారు సెప్టెంబర్ 24వ తేదీన తిరిగి హైదరాబాద్ వచ్చి 25వ తేదీన ఢిల్లీ వెడతారు.

* * *

కేంద్రప్రభుత్వం ఇరిగేషన్, విద్యుత్ శక్తిశాఖ మంత్రి శ్రీ పట్టాభి అహమ్మద్ సెప్టెంబర్ 21వతేదీన హైదరాబాద్ వచ్చి, అదే రోజు సాయంత్రం బెంగుళూరు వెడతారు.

సహన, సహకారాల లోపమే వివాదాలకు మూలకారణం - హాథీ వివరణ

చండీగఢ్, సెప్టెంబరు 20—

పరస్పర అభిప్రాయ భేదాల పరిష్కారానికి, దేశాన్ని పటిష్టం చేయడానికి ప్రజలు క్రమశిక్షణను, సహనభావాన్ని ప్రదర్శించాలని కేంద్ర హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నిన్న ఇక్కడ విజ్ఞప్తిచేశారు.

బలవంతరాయ్ మెహతా స్మారకోపన్యాసాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ హాథీ "ఇండియా భద్రతకు అంతర్గత ప్రమాదం" అనే విషయంమీద ప్రసంగించారు. ప్రజలలో పరస్పరావగాహన, సహాయ సహకారాలు లేకపోవడం అన్ని వివాదాలకు మూల కారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంలో పదేశరాల వివాదాన్ని, రాష్ట్ర సరిహద్దుల తగవులను ఆయన ప్రస్తావించారు.

దేశంలో విద్యార్థులలో ప్రబలిన క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రస్తావించి, అందుకు వారెంత మాత్రం బాధ్యులకారని ఆయన అన్నారు. విభిన్న మత సిద్ధాంతాలుగలవారి మధ్య సహనభావంలేనిచోట వాతావరణమే అందుకు కారణమని శ్రీ హాథీ అన్నారు.

అంతరంగిక పరిపాలనను ప్రశాంతంగా సాగిపోనివ్వడానికి, దాటికి పుష్టిని చేకూర్చడానికి అల్పవిషయాలపై ప్రజల వివాదపడడం వ్యవహారమ అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కేంద్రమంత్రి అన్నారు. ఈ విధంగా నడచుకుంటే పాకిస్తాన్, చైనాల సవాలును ఎదుర్కోడానికి దేశం శక్తి సంపన్నంగా వుండగలదని ఆయన అన్నారు.

అదే విషయంమీద శ్రీ కాకా కలేల్కర్ మాట్లాడుతూ, అన్ని భాషల అభివృద్ధికి సమాన అవకాశాలు కలుగజేయాలని అన్నారు. ఒక ప్రత్యేక భాష అభివృద్ధికి కృషి చేసినంత మాత్రాన అది దేశ సమైక్యతకు ప్రమాదమని భావించరాదని ఆయన అన్నారు. దేశాన్ని 40, 50 భాషా ప్రాంతాలుగా విభజించడానికి తాను ముఖాంగా ఉన్నట్లు కాకాసాహెబ్ అన్నారు. భాషా రాష్ట్రాలు తమ పరిమాణానికి అనుకూలంగా ప్రత్యేక హక్కులు కలిగిఉండాలని ఆయన అన్నారు.

దేశాన్ని ఎక్కువ రాష్ట్రాలుగా విభజించడంవల్ల నిపుణతగల పరిపాలకుల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ దృష్టితోనే భాషా ప్రాతిపదికపై పంజాబు పునర్వ్యవస్థీకరణ జరగడానికి తాను హర్షం వెలిబుచ్చుతున్నట్లు ఆయన అన్నారు.

దేశభద్రతకు ఒకే ఒక ప్రమాదం-మతమౌఢ్యంకారణంగా వస్తున్నదని శ్రీ కాకా సాహెబ్ అన్నారు.

శ్రీ జి.వి. సుబ్బారావు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 20— ఆంధ్రమహాసభ పక్ష అధ్యక్షుడు శ్రీ జి.వి. సుబ్బారావు ఒక ప్రకటన చేస్తూ చతుర్థ ప్రణాళికలో గోదావరిలోయ ప్రాజెక్టులను, విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీని చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఉత్తరాలు, టెలిగ్రాముల ద్వారా పత్రికలకు విజ్ఞప్తులు పంపాలని పార్లమెంట్, శాసన సభ్యులను, ప్రజాసేవలో నిమగ్నమై వున్న కార్యకర్తలను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

ప్రణాళికకు తుది మెరుగులు దిద్దుతున్న ప్రస్తుత సమయంలో మొత్తం రాష్ట్రం నుంచి కక్షణకే విజ్ఞప్తులు అందచేయడం అత్యవసరమని ఆయన సూచించారు.

ధరవరలు

విజయవాడ, సెప్టెంబర్ 20—

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	321.00
పాతవి	360.00
పాలకొల్లులో కొత్తవి	310.00
పాతవి	350.00
అమలాపురం పాతవి	320.00
కొత్తవి	30000.

బులియన్ మార్కెట్

పండి 1 కిలోగ్రాము	343.00
" 10 గ్రాములకు	3.60

నిత్యం ధరలు

పంచదార్లు (కిలో) 100 కిగ్రా	76.02
అక్కచ్చలు	63.45

ధాన్యం ధరలు

బియ్యం 75 కిగ్రా	39.3
పంచదార్లు (కిలో)	31.21

ఆపరాలు

కందులు 100 కిగ్రా	77.00
మినపగుళ్లు	1 4.00
పెసలు	93.00
శనగలు	140.00
వేరుశనగకాయ	147.32
వేరుశనగనూనె	454 40
వేరుశనగపప్పు	212.50

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, సెప్టెంబర్ 20

వేరుశనగనూనె	408.00
ఆముదంనూనె	350.00
వేరుశనగపిండి	44 50
వేరుశనగపప్పు	163 0

హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 20— శ్రీ కె.జయప్రకాశ్‌రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈవిధంగా వున్నాయి (ఫోన్ నెం.43989).

(ధరలు 100 కి. గ్రా. లకు)

పసుపు	120.00	128.00
కందులు	80.00	85.00
ఎర్రకందులు	75.00	78.00
పెసలు	98.00	102.0.
మినుములు	108.00	112.00
శనగలు	150.00	165.00
వల్లతులపలు	78.00	80.00
నల్లతులపలు	75.00	78.00
నల్లం	82.00	80.00
తైదలు	—	85.00
బియ్యం	450.00	600.00
వింతవండు	130.00	170.00
నువ్వులు (ఎర్రవి)	—	185.00
ఉల్లిగడ్డలు	34.00	46.00
వేరుశనగ	120.00	125.00
నువ్వులు (తెల్లవి)	—	250.00
వత్తిగింజలు	—	80.00
పెద్ద కందిపప్పు	—	119.00
చిన్న కందిపప్పు	—	110.00
పరిశనగపప్పు	—	128.00
పసియాలు	—	150.00
ఇలాతికాయ (కొత్తది)	—	150.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	250.00	260.00
ఇలాతి పలుకులు (చిన్నవి)	—	180.00
ఆముదాలు	—	185.00
మిరపపప్పు	—	148.00
గోధుమలు	—	145.00
ఎర్ర గోధుమలు	—	115.00
పుక్కగోధుమలు	—	135.00
పెసరపప్పు	—	185.00

పాతాళగంగ వద్ద స్నానఘట్టం

ఏర్పాటుకు శ్రీశైక్షేత్ర ధర్మకర్తల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, సెప్టెంబరు 20— ఇటీవల శ్రీశైలక్షేత్ర ధర్మకర్తల మండల సమావేశాలు శ్రీశైలంలో ప్రెసిడెంటు శ్రీ పైడి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగాయి. సభ్యులు శ్రీయుతులు మద్దూరి సుబ్బారెడ్డి, కోట పున్నయ్య, మేడా సుబ్బయ్యచెట్టి, హాజరయారు. మరొక సభ్యులు డాక్టరు బి. వి. ఎస్. బలవంతరావు రాలేదు.

శృంగేరీపీఠాధిపతి శ్రీశంకరాచార్యస్వామి శంకరమఠం నిర్మించుకోవడానికి రెండు స్థానాలు కేటాయించారు.

శ్రీశైల దేవస్థానం మోటారు కార్మికుల జీతాలు పెంచడానికి, మెకానిక్‌ను, ప్రయోగస్థాయికి పెంచడానికి తీర్మానించారు.

శ్రీశైల శంకరేశ్వరాలకి పోషానాలు కట్టించవలసిన నిర్ణయించారు. దేవస్థాన వర్క్‌షాపులో మెకానికల్ ఇంజనీరును నియమించడానికి, శ్రీశైలం ప్రాజెక్టు డామ్ నిర్మాణానంతరం పాతాళగంగకు వెళ్ళే దారిలోఉన్న గొల్లభావి మండపం, రాతి వంటి మునిగిపోకాయి కనుక వాటిని మార్చడానికి, పాతాళగంగలో స్నానఘట్టం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు, శివాజీ గోపురానికి సమీపాన శంకర ప్రార్థన మందిరం నిర్మించవలసినదిగా అంగాన్ని త్రోసివున్నారు.

దేవస్థానం అమాయకీకి వున్న రోడ్డును హైవేసువారికి వప్పగించవలసినదిగా నిర్ణయించారు.

సిద్దిపేటలో హిందీ దినోత్సవం

సిద్దిపేట, సెప్టెంబర్ 20— మెదక్ జిల్లా సిద్దిపేటలో ఇటీవల శ్రీ ఎం. రాజలింగం. శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన హిందీ దినోత్సవం జరిపారు. శ్రీయుతులు ఎస్.పి. రామలింగయ్య, దావూద్ అలీ, పి. పరమేశ్వరాచార్యులు, బి. చంద్రయ్య, ఎం. విఠల్, ఎం. జె. ప్రసాద్ హిందీ భాషా ప్రాముఖ్యతను వివరించారు. శ్రీ బి. చంద్రయ్య వందన సమర్పణం చేశారు.

వరంగల్లు పట్టణంలో మరొక వార్డుకు వీధి దీపాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 20— రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి అధ్యక్షుడు శ్రీ జె. వి. పరమేశ్వరరావు కిందటి గురువారం నాడు వరంగల్లు పట్టణంలోని పెరికివాడ వార్డులో వీధి దీపాలను ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ బుచ్చయ్య అధ్యక్షత వహించారు.

క్రీడాభిరామం

ఇండియాపై జపాను హాకీ జట్టు విజయం

టోక్యో, సెప్టెంబర్ 20 — ఇండియా-జపాను హాకీ టీములమధ్య నిన్న ఇక్కడ సాపోరో గ్రౌండ్స్‌లో జరిగిన పోటీలో ఇండియాను 3-2 గోల్సు తేడాతో జపాను ఓడించి విస్మయం కలిగించింది.

ఆట పూర్వార్థం లోపల ఇండియా జపాను మీద ఒక గోలు సాధించింది. మళ్ళీ ఉత్తరార్థంలో రెండు జట్లు స్కోరు సమానంకాగా జపానుపై ఇండియా మరొక గోలు కొట్టింది. కాని ఉత్తరార్థపు ఆట 25వ నిమిషంలో జపాను చేతిలో ఓడిపోయింది. అప్పుడు జపాను తన మూడవ గోలును సాధించింది.

వాతావరణం బాగానే ఉన్నప్పటికీ శనివారం కురిసిన వర్షం ఫలితంగా హాకీ మైదానం పొంగి ఉంది. ఈ మాచ్‌ని జపాను పెనిసిలిన్ వండ్ యన్ హెచ్.కె. ప్రసారం చేసింది.

ఇండియా మొదటి గోలును అరవ నిమిషంలో సాధించింది. ఇనామ్-ఉర్-రహమాన్ ఈ గోలుచేశాడు. తరువాత ఇండియా అంత సఫలంగా ఆడలేదు, మొదట సగం ఆటవరకు ఇదే స్థితిలో ఆట సాగింది. మొత్తంమీద ఇండియా జట్టుకు మూడుసార్లు పెనాల్టీ కార్నర్లు వచ్చినప్పటికీ ఒక్కగోలు కూడ సాధించలేకపోయింది.

గుంటూరు జిల్లా యాదవ మహాసభవారి సమావేశం

కారంచేడు, సెప్టెంబర్ 20— ఇటీవల గుంటూరు జిల్లా యాదవ మహాసభవారు పెదెడంటు శ్రీ వంటికి కోటయ్య యాదవ అధ్యక్షతన కారంచేడులో సమావేశమై ఆంధ్రప్రదేశ్ యాదవసభను గుంటూరు జిల్లాలో వచ్చే సంవత్సరంలో జరపడానికి తీర్మానించారు.

గుంటూరు జిల్లా చీరాల, బాపట్ల, రేపల్లె, మంగళగిరి నల్లూరు నియోజకవర్గాలనుంచి రానున్న జనరల్ ఎన్నికలలో పోటీచేయడానికి "గొల్లభామ", చలన చిత్రం పేరుతో నిర్మించడానికి తగు ప్రయత్నం చేయవలసిన పీఠం నిర్ణయించారు.

సభలో సర్వశ్రీ గనిని వెంకటేశ్వర్లు, టి. నుల్లయ్య, వడ్లమూడి తిరుపతిరావు, రాదాపుల రామారావు, నీలకా ఆంజనేయులు, గడ్డం వెంకటేశ్వర్లు, నుల్లారావు పిచ్చయ్య, వి. వి. రావు, విహెచ్. వీరయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

గుడివాడలో వ్యవసాయ ప్రదర్శన

గుడివాడ, సెప్టెంబర్ 20 —గుడివాడ, బందరు, కైకలూరు తాలూకాల రైతులు ఇటీవల ఇక్కడ వ్యవసాయ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కృష్ణాజిల్లాలో అపారధాన్యాలను అధికంగా పండించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

యంత్రాలను ఉపయోగించి పంటల నాణ్యత వృద్ధిపరచడంలో ముందంజ వేసిన రైతులు పెక్కుమంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

డాన్ కన్స్ విజయవాడవారు ప్రత్యేకంగా ట్రాక్టర్ పోటీలు నిర్వహించారు. ప్రదర్శన వద్ద ట్రాక్టర్లను చక్కగా నిర్వహించినవారికి ట్రాక్టరు కిరీటాలను బహుమానంగా పంచారు.

ఎస్కార్ట్స్ లిమిటెడ్‌కు వచ్చంతించిన శ్రీ దబ్బు. ఆర్. పె న్మెట్రాలు బహుమతులు ఇచ్చారు. ఈ ట్రాక్టర్ల అమ్మకం అభివృద్ధి చెందిన తరువాత రైతులకు ట్రాక్టర్ల తయారీలో, నిర్వహణలో గురించి శిక్షణ ఇచ్చే పథకం కంపెనీకి కలదని అధికారులు తెల్పారు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-2
Editor : Narla Venkateswara Rao